జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి శుక్రవారం 13 జూన్ 2025 సంపుటి : 15 సంచిక : 272 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com






# కూలిన విమానం...

- విమానంలో ఉన్న 241 మంది దుర్మరణం..!
- 229 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు మృతి
- 10 మంది విమాన సిబ్బంది మృతి
- 20 మంది మెడికల్ స్టూడెంట్స్ మృతి!
- ఎయిరిండియా ప్రమాదంలో మృత్యుంజయుడు
- ఒక ప్రయాణికుడు బతికే ఉన్నాడని ప్రకటించిన సీపీ
- 11ఏ సీటులో ఉన్న వ్యక్తి బతికాడంటున్న పోలీసులు
- ఆలస్యంగా గుర్తించిన పోలీసులు..
- రమేష్ విశ్వాస్ కుమార్‌గా గుర్తింపు

2




## ఎయిరిండియా నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా?

మెయింటెనెన్స్ లోపంతో ప్రమాదం జరిగిందనే అనుమానం

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన

- విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది
- తాను ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నా..



# తొలి అడుగు ప్రజల్లో భరోసా



- కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తిపై సీఎం చంద్రబాబు ట్వీట్
- సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం
- ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి
- ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతిరోజూ పని చేస్తున్నామన్నారు
- "అనేక సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం.
- పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం

**అమరావతి**

ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతిరోజూ పని చేస్తున్నామన్నారు. "అనేక సమస్యలు, ఆర్థిక సవాళ్లను దాటుకుంటూ ముందుకెళ్తున్నాం. ఏడాది కాలంలోనే పేదల సేవలో, పింఛన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో.. లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు ఇవ్వనున్నాం. పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం - మిగతా3లో

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సభకు పేరు మార్పు

- ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహించే సభకు 'సుపరిపాలన- తొలి అడుగు' పేరును రాష్ట్ర ప్రభుత్వం ఖరారు
- అంతకు ముందు సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ అనే టైటిల్‌ను ఖరారు
- సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం
- అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కార్యక్రమాన్ని నేటికి వాయిదా



'తల్లికి వందనం'..

## 67 లక్షల మందికి రూ.10,091కోట్లు

- ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు
- ఏపీ సీఎం చంద్రబాబు
- "సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం
- పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం.
- గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే..
- మేం 67,27,164 మందికి వర్తింపజేశాం.

గవర్నమెంట్ సెక్యూరిటీస్‌లో పెట్టుబడి పెట్టడం ఇప్పుడు మరింత సులభం...

గవర్నమెంట్ సెక్యూరిటీస్‌లో పెట్టుబడి పెట్టడానికి: ఆర్‌బీఐ రీటెయిల్ డైరెక్ట్ మొబైల్ యాప్‌ని ఉపయోగించడం మొదలు పెట్టండి ఎప్పుడైనా, ఎక్కడైనా

ఇవి కూడి ఉన్నాయి

- ట్రెజరీ బిల్స్
- సావరెయిన్ గోల్డ్ బాండ్స్
- ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్ 2020




ఆర్‌బీఐ రీటెయిల్ డైరెక్ట్ మొబైల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోడానికి స్కాన్ చేయండి

రసికా రాజే
భారతీయ బ్యాడ్మింటన్ ప్లేయర్ మరియు ఆర్‌బీఐ ఉద్యోగి

ఆర్‌బీఐ రీటెయిల్ డైరెక్ట్ మొబైల్ యాప్ ప్రయోజనాలు:

- గవర్నమెంట్ సెక్యూరిటీస్ మార్కెట్‌లోకి ప్రవేశం చేతి వేళ్లలోనే
- తక్షణమైన లాగిన్, సరళమైన యూజర్ ఇంటర్‌ఫేస్ మరియు సులువైన గమనాగమనము
- వివిధ రకాల చెల్లింపు మార్గాలు - యూపీఐ, నెట్ బ్యాంకింగ్ మరియు NACH
- మెచ్యూరిటీకి గ్యారెంటీడ్ రాబడులు, బ్రోకరేజ్ ఉండదు, ఏ ఇతర రుసుములూ ఉండవు




మరిన్ని వివరాల కొరకు https://rbiretaildirect.org.in సందర్శించండి
మాకు వ్రాయండి: support@rbiretaildirect.org.in

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# కూలిన విమానం..

**అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం..**
**జనావాసాల్లో కూలిన ఎయిర్ ఇండియా ఫ్లైట్**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘాని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలింది. విమానంలో చాలామంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రమాదం తరువాత ఆకాశంలో దట్టమైన పొగ వ్యాపించింది. టేకాఫ్ కాగానే విమానం కుప్పకూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు.. మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. జనావాసాలపై విమానం కూలినట్లు చెబుతున్నారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. అహ్మదాబాద్‌లో టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొట్టిందని సమాచారం. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారని చెబుతున్నారు.

**కూలిన ఎయిరిండియా విమానంలో గుజరాత్ మాజీ సీఎం**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు సమాచారం.

ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం

భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్‌లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.






**ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు..**

గాంధీనగర్: ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు. అహ్మదాబాద్ విమానం ప్రమాదం నుంచి రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే సీటు ఏ11 ప్రయాణికుడు నడుచుకుంటూ బయటకు వచ్చినట్లు పలు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రయాణికుడు 38ఏళ్ల రమేష్ పటేల్ అని తెలుస్తోంది. విమానం కూలిన తర్వాత ఎమర్జెన్సీ గేటు నుంచి భయటకు వచ్చినట్లు అహ్మదాబాద్ పోలీసులు ఆలస్యంగా గుర్తించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడ్డాడని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జిఎస్ మాలిక్ చెప్పారని ఏఎన్ఐ నివేదించింది. 11%ూ% సీటులో ఒక ప్రయాణీకుడు ప్రాణాలతో బయటపడినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ప్రయాణికుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. అయితే,మరణాల సంఖ్య గురించి స్పష్టత ఇవ్వలేదు. కానీ నివాస ప్రాంతంలో విమానం కూలిపోవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది'అని మాలిక్ అన్నారు.

**కేంద్రం హెచ్చరికను పెడ చెవిన పెట్టి.. 242 మంది మృతికి ఎయిరిండియానే కారణమా?**

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీతో సహా 242 మంది ప్రయాణికులు మరణించిన జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. మరణాలపై కేంద్రం అధికారిక ప్రకటన ఇవ్వాల్సి ఉంది. అయితే ఈ విమాన ప్రమాదానికి కారణం ఎయిరిండియా?నిర్లక్ష్యమేనని తెలుస్తోంది. ఇవాళ మధ్యాహ్నం కూలిన విమానం ఇప్పటికే గతంలో పలు మార్లు మొరాయించింది. గత డిసెంబర్‌లో ఇదే ఫ్లైట్‌లో పొగలు కమ్ముకున్నాయి. గతవారం ఇదే విమానం ప్యారిస్ వెళ్తుండగా మొరాయించడంతో పైలెట్ షార్జాలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వరుస ఘటనలపై విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిరిండియా విమానానికి హెచ్చరికలు జారీ చేసింది. అయినా పట్టించుకోలేదని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గురువారం మధ్యాహ్నం 1.38 నిమిషాలకు 242 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బందితో బోయింగ్ 787-7 డ్రీమ్ లైనర్ విమానం బయల్దేరింది. అయితే ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే.. 1.43ని. ప్రాంతంలో విమానం ప్రమాదానిక గురైంది. సుమారు 825 అడుగుల ఎత్తులో క్రాష్ ల్యాండ్ అయ్యింది. నేరుగా ఓ చెట్టును ఢీ కొట్టి జనావాసాలపై పడింది. ఆ సమయంలో భారీ పేలుడు సంభవించింది. ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే.. అదీ ఎయిర్‌పోర్ట్ పరిధిలోనే ప్రమాదానికి గురైనట్లు డీజీసీఏ ప్రకటించింది. విమానంలో ఉన్న మొత్తం 242 మంది మృతి చెందినట్లు సమాచారం. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు,10 మంది విమాన సిబ్బంది మృత్యువాత పడ్డారు. వీరిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు,ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు.

**కూలిన విమానం..**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం 110 మంది ప్రయాణికులు మరణించినట్లు ప్రాథమిక సమాచారం. ఎయిర్ పోర్టు నుంచి బయల్దేరని ఎయిరిండియా విమానం మేఘాని నగర్‌లోని బీజే ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కూలింది. ఈ విమాన ప్రమాదంలో 20మంది వైద్య విద్యార్థులు మరణించినట్లు తెలుస్తోంది. భోజనం సమయం కావడంతో హాస్టల్‌లోనే పీజీ వైద్య విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల మరణాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు


**జెరుసలేం:** పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఈ క్రమంలో ఏ సమయంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయొచ్చంటూ అమెరికన్ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ దాడి ఆపాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. నెతన్యాహు మాత్రం ఇరాన్‌పై దాడి విషయంలో వెనక్కి తగ్గబోమని తేల్చేశారు. ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ త్వరలోనే ఇరాన్‌పై దాడి చేయనుందని.. ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం ఉందని వాషింగ్టన్ పోస్ట్ కథనంలో పేర్కొంది. ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు హైలెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న అమెరికన్లు తిరిగి సొంత దేశం వచ్చేయాలంటూ ట్రంప్ పిలుపునిచ్చారు. అక్కడి నుంచి అమెరికన్ సిబ్బందిని తరలించే చర్యలు



తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రముఖ మీడియా హౌస్ ఆక్సియోస్ నివేదిక ప్రకారం.. ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందం కుదుర్చుకునేందుకు గత కొంత కాలంగా చర్చలు జరుపుతూ వస్తోంది. తాజాగా జరిపే చర్చలు విఫలమైతే.. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ ప్రధాని ట్రంప్ అనుమతి కోరనున్నారు. ఇజ్రాయెల్ హెచ్చరికలపై ఇరాన్ సైతం అదే రీతిలో బదిలిస్తోందని ఆదేశ ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్‌జాదె హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమెరికా మిలిటరీ బేసులపై నేరుగా దాడులు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇరాన్ హెచ్చరికలతో అమెరికా విదేశాంగ శాఖ, బహ్రెయిన్, కువైట్ వంటి దేశాల్లో ఉన్న దౌత్య కార్యాలయాల్లో అత్యవసర చర్యల కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మధ్యప్రాచ్యం, తూర్పు యూరోప్, ఉత్తర ఆఫ్రికాలోని యుఎస్ దౌత్య కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు పంపించాయి. అంతేకాక, బహ్రెయిన్, కువైట్ వంటి ప్రాంతాల నుంచి అవసరం లేని సిబ్బందిని స్వచ్ఛందంగా వెనక్కు పంపేందుకు అనుమతి ఇచ్చింది. అమెరికా మిలిటరీ బేసులు ప్రస్తుతం ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటువంటి సున్నితమైన పరిస్థితుల్లో ఇజ్రాయెల్ నిర్ణయంతో పశ్చిమాసియా దేశాల్లో కమ్ముకున్న యుద్ధమేఘాలతో భయాందోలన నెలకొంది.

# భారత్‌తో సంబంధాల బలోపేతానికి ఇదో చక్కని అవకాశం: కెనడా

**కెనడా ప్రధాని మార్క్ కార్నే**



**టొరంటో:** అంతర్జాతీయ వాణిజ్యరంగంలో వైవిధ్యంగా ముందుకువెళ్తున్న భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కెనడా ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ సుంకాలు విధించి విసిగిస్తున్న అమెరికాతో.. వాణిజ్య సంబంధాలను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో.. భారత్‌తో చర్చలు జరపాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. వచ్చేవారం అల్బెర్టా వేదికగా జరగనున్న జీ7 సమావేశాలకు భారత్ ప్రధాని మోదీని ఆహ్వానించడంపై అక్కడి ప్రతిపక్షాలు విమర్శిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రభుత్వం ఈమేరకు స్పందించింది. ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించడానికి జీ7 ముఖ్యమైన వేదిక అని కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మనీందర్ సంధూ వ్యాఖ్యానించారు.

" కెనడా ఆర్థిక ప్రాధాన్యతలపై చర్చించేందుకు జీ7 ఓ ముఖ్యమైన వేదిక. పరస్పర ఆర్థిక సహకారం, జాతి భద్రతకు సంబంధించిన అంశాల గురించి విపులంగా చర్చించేందుకు అవకాశం ఉంటుంది. కొంతమంది నాయకులను ఆహ్వానించడంపై స్థానిక నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ, ఈ ఆర్థిక సంక్షోభ సమయంలో పరస్పరం సహకరించుకోవాలి. మన సమస్యలు కొన్నింటిని పరిష్కరించుకోగలగాలి. విమర్శలకు పదునుపెడుతున్న నాయకులు ఈ విషయాన్ని గుర్తిస్తారని భావిస్తున్నాను" అని మనీందర్ మీడియాకు తెలిపారు. జీ7 సదస్సులో ప్రధానంగా జాతి భద్రత, విదేశీ జోక్యం అంశాలపై చర్చించబోతున్నట్లు ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే స్పష్టం చేశారన్న ఆయన.. పరస్పర ఆర్థిక సహకారంపైనా సదస్సులో చర్చించబోతున్నట్లు తెలిపారు. మరోవైపు కెనడా గడ్డపై హింసకు తావులేదని మనీందర్ పునరుద్ఘాటించారు. భారత్‌తో దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నా, ముఖాముఖి మాట్లాడాలన్నా జీ7 సదస్సు ఓ చక్కని వేదికని పేర్కొన్నారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. క్రమంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు బలహీనపడ్డాయి. ఈ నేపథ్యంలోనే మనీందర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## కనిపించని 'ఉగ్ర'భయం..



**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్ముకశ్మీర్‌లో పర్యాటకం ఒక్కసారి స్తంభించిపోయింది. అప్పటికే విహారయాత్రలకు టికెట్లు బుక్ చేసుకున్న వాళ్లు చాలా మంది ప్రయాణాలు రద్దు చేసుకున్నారు. దీని ప్రభావం త్వరలో ప్రారంభం కానున్న ప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్రపైనా పడుతుందని అంతా భావించారు. అయితే, అనుమానాలను పటాపంచలు చేస్తూ.. భారీ సంఖ్యలో యాత్రికులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. జమ్ముకశ్మీర్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు 3.31 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రకోసం పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. అమర్‌నాథ్ గుహకు చేరుకోవాలంటే 45 కిలోమీటర్ల మేర ట్రెక్కింగ్ చేస్తూ వెళ్లాలి. దీనికి పహల్గాం ఓ బేస్ క్యాంప్‌గా ఉపయోగపడుతుంది. అక్కడికి చేరుకున్న యాత్రికులు కొద్దిసేపు సేదతీరి మళ్లీ ప్రయాణం ప్రారంభిస్తారు. అదే ప్రాంతంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరగడంతో యాత్రికుల సంఖ్య తగ్గుతుందని అధికారులు భావించారు. అయితే, ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు, స్థానికంగా భద్రత పెంపుతో అమర్‌నాథ్ యాత్రకు పెద్ద సంఖ్యలో స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జులై 3న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమై ఆగస్టు 9న ముగుస్తుంది. గతేడాది 52 రోజుల పాటు యాత్ర జరగ్గా.. ఈ సంవత్సరం మాత్రం కేవలం 38 రోజుల్లోనే ముగియనుంది. పహల్గాం, బాల్‌తాల్ మార్గాల్లో యాత్రికులను అనుమతించనున్నారు. దాదాపు 5 లక్షల మందికిపై భక్తులు ఈ యాత్రలో పాల్గొంటారని శ్రీ అమర్‌నాథ్ ఆలయ బోర్డు (ఎస్ఏఎస్‌బీ) అంచనావేస్తోంది. అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడిన మంచు లింగాన్ని దర్శించుకోవడాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. దీనిని దర్శిస్తే సాక్షాత్తు పరమశివుడిని దర్శించుకున్నట్లేనని నమ్ముతారు.

## ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారక ఘటన



**ఢిల్లీ:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు విమాన ప్రమాదం జరిగిన వెంటనే హోంమంత్రి అమిత్ షా మాట్లాడిన ప్రధాని మోదీ.. ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఇది మాటల్లో చెప్పలేని హృదయ విదారకర ఘటన అని మోదీ ట్వీట్ చేశారు. తాను ఎప్పటికప్పుడు పరిస్థితిన సమీక్షిస్తున్నానని,. బాధితులకు సహాయం చేస్తున్న మంత్రులు, అధికారులతో మాట్లాడుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి**

విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా బాధించిందన్నారు. ఇది హృదయ విదారక ఘటన అని పేర్కొన్న ఆమె.. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి దేశం అండగా నిలుస్తుందన్నారు.

కాగా, ఈ రోజు గురువారం(జూన్ 12) అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 100 మందిపైగా దుర్మరణం చెందినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను స్థానిక సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు.

ఇది మాటల్లో వర్ణించలేని హృదయవిదారక ఘటన : మోదీ

ఇందులో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ దేశస్థులు ఉన్నారు. ఏడుగురు పోర్చుగీస్‌కు చెందిన వారు ఉండగా, ఒక కెనడా దేశస్థుడు ఉన్నారు. విమానంలో 217 మంది పెద్దలు, 11 మంది చిన్నారులు, ఇద్దరు పసిపిల్లలు ఉన్నారు. విమాన ప్రమాద ఘటన తర్వాత పలు మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. :

## ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు

**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదం మహా విషాదమని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయవాడ నుంచి హుటాహుటిన బయల్దేరి అహ్మదాబాద్ వెళ్లిన ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ప్రమాద ఘటన నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదం గురించి ఆరా తీశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే నేను విజయవాడ నుంచి నేరుగా బయల్దేరి వచ్చాను. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం" అన్నారు.

## శత్రుదేశ డ్రోన్లను కూల్చితే నెలకు రూ.2.2 లక్షలు.. వినూత్న కార్యక్రమానికి ఉక్రెయిన్ శ్రీకారం



ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడుతోంది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ రక్షణ శాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి తారాస్ మెల్నిచుక్ టెలిగ్రామ్‌లో ప్రకటించారు. ఈ పథకం కింద, ప్రత్యేకంగా శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనున్నారు. వీరు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రష్యా డ్రోన్లను పసిగట్టి, వాటిని కూల్చివేయాల్సి ఉంటుంది. ఇందుకు అయ్యే ఖర్చును స్థానిక బడ్జెట్ నుంచి కేటాయించనున్నారు. మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని ఉక్రెయిన్ వార్తా సంస్థ కీవ్ వెల్లడించింది.

# తొలి అడుగు ప్రజల్లో భరోసా

-మొదటిపేజీ తరువాయి

ఏడాది పాలనను పూర్తి చేసుకుందన్నారు. ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తొలి అడుగు ప్రజల్లో భరోసాను కలిగించిందని.. మలి అడుగు కూడా విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ సీఎం పోస్ట్ చేశారు.

**చంద్రబాబు ట్వీట్ ఇదే..**

'సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజల ఆశీర్వాదంతో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ఏడాది పూర్తి చేసుకుంది. ప్రజల ఆకాంక్షలను తీర్చడం కోసం శక్తి వంచన లేకుండా ప్రతి రోజూ పని చేస్తున్నాం. అనేక సమస్యలను, ఆర్థిక సవాళ్లను దాటుకుని ఏడాది కాలంలోనే పేదల సేవలో, పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2, తల్లికి వందనం, మత్స్యకార సేవలో లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తెచ్చాం. మెగా డీఎస్సీతో టీచర్ ఉద్యోగాలు.. పెట్టుబడులతో ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనకు అడుగులు వేశాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సహా రైతు సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నాం. ఈ నెలలోనే



అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సాయం అందిస్తాం. ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతీ ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం చేపట్టాం. రాజధాని నిర్మాణం, పోలవరం పనులను మళ్లీ గాడిన పెట్టాం. రైల్వే జోన్ సాధించాం. స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాం. మీ ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను. ఏడాది పాలనను విజయవంతం చేయడానికి సహకరించిన, పని చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. సుపరిపాలనలో తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించింది... మలి అడుగు మరింత సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

**చెయ్యాల్సింది ఎంతో ఉంది: లోకేష్**

అలాగే మంత్రి నారా లోకేష్ కూడా ప్రజా పాలనకు నేటితో ఏడాది పూర్తి సందర్భంగా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజా పాలన ప్రారంభమై నేటికి ఏడాది పూర్తైందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు పడిందన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం మొదలైందని తెలిపారు. ఇచ్చిన ప్రతీ హామీ ఒక పద్ధతి ప్రకారం అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి బాట పట్టిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చెయ్యలేని ఎన్నో పనులు ఏడాదిలోనే పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. అన్ని పనులు ఏడాదిలోనే పూర్తి చేశామని కాలర్ ఎగరేయడం లేదని.. చెయ్యాల్సింది ఎంతో ఉందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం ప్రతినిత్యం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ప్రజాసేవలో నిమగ్నమవుతామని.. సుపరిపాలనకు సహకరించిన ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# కమలం క్యాడర్‌లో నిరుత్సాహం
# నమ్ముకున్న వాళ్లకు రాని పదవులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరిపై వత్తిడి పెరుగుతున్నట్లుంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ బీజేపీ నేతలకు అన్యాయం చేస్తుందన్నది పార్టీలో అందరి నోటా వినిపిస్తున్న మాట. కేంద్ర నాయకత్వంపైనా, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుపైన వత్తిడి తెచ్చి ఎక్కువ పదవులను రాబట్టుకునేలా ప్రయత్నించడంలో పురంద్రీశ్వరి విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురంద్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మొన్నటి ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలను పొత్తులో భాగంగా తీసుకున్నారని, అదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేస్తున్నా పెదవి విప్పడం లేదని కొందరు నేతలు అంటున్నారు. బీజేపీకి కేటాయించిన నాలుగైదు పోస్టుల్లోనూ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన వాళ్లకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని, బీజేపీలో తొలి నుంచి ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించుకోవడంలో చిన్నమ్మ ఫెయిల్ అయ్యారని సొంత పార్టీ నేతలేఅంటున్నారు. సామాజికవర్గం కోణంలో కూడా పదవుల పంపిణీ బీజేపీకి కేటాయించిన విషయంలో జరగలేదని అంటున్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల విషయంలో కేంద్రపార్టీ నాయకత్వం తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి పదవులు ఇస్తుంటే, నామినేటెడ్ పదవులు మాత్రం ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఇవ్వడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన ప్రమేయం ఏమీ లేదని...



పురంద్రీశ్వరి అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ తన ప్రమేయం ఏమీ లేదని చెబుతున్నారు. కేవలం కేంద్ర నాయకత్వం సూచనల మేరకే అన్ని పదవుల భర్తీ జరుగుతుందని చెబుతున్నారు. పురంద్రీశ్వరి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ తన ప్రమేయం లేకుండానే నేరుగా టీడీపీ నాయకత్వం కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి పదవులను భర్తీ చేస్తున్నారని అంటున్నారు. బీజేపీ నాయకులు మాత్రం తమకు పదవులు దక్కకపోవడానికి కారణం పురంద్రీశ్వరిమెతకవైఖరి అని చెబుతున్నారు. పట్టుబట్టే నైజం లేకపోవడం వల్లనే చాలా పదవులు తమకు రాకుండా కోల్పోవాల్సి వస్తుందని, ఇకనైనా త్వరలో బర్తీ కానున్న పోస్టుల్లో బీజేపీ నేతలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చిన్నమ్మపై వత్తిడి తెచ్చేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారు.

# 16 గజాల్లో 3 అంతస్తులా..కూల్చేయండి

**ఏలూరు :** 16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మిస్తుండటం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో చర్చనీయాంశమైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఈ నిర్మాణం చూసి ఆశ్చర్యపోయారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని వెంటనే కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. తక్కువ స్థలంలో ఇంత పెద్ద నిర్మాణం ఎంతవరకు సురక్షితమని ప్రజలు అనుకుంటున్నారు. 16 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవనం కట్టడం సాధ్యమా.. నో డౌట్ అసాధ్యమనే సమాధానం వస్తుంది. కానీ ఓ వ్యక్తి మాత్రం 16 గజాల స్థలంలో మూడంస్తుల భవనాన్ని నిర్మించాడు. ఏం జరిగిందని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు తెలిశాయి.. ఈ భవనం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమగోదావర జిల్లా ఉండి నియోజకవర్గంలో నిర్మించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.. దీనిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆ ప్రాంతానికి వెళ్లారు.. ఈ భవనాన్ని చూసి షాకయ్యారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని పంచాయతీ కార్యదర్శిని వెంటనే కూల్చివేయాలని ఆదేశించారు. పాలకోడేరు మంగయ్య చెరువు సమీపంలో చిన్న స్థలంలో ఈ భవనం కడుతుండటం చర్చనీయాంశమైంది. రోడ్డు పక్కన స్థలం ఉండటంతో చాలామంది ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలోనే రఘురామ కంటపడింది. స్థానికులు అనుమతులు తీసుకోలేదని చెప్పడంతో డిప్యూటీ స్పీకర్ సీరియస్ అయ్యారు. పంచాయతీ కార్యదర్శిని పిలిచి.. ఆ భవనాన్ని అనుమతి లేకుండా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. ఆ భవనాన్ని కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో ఈ భవనం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంత తక్కువ స్థలంలో మూడు అంతస్తులు నిర్మించడం అంత సేఫ్ కాదంటున్నారు. హైదరాబాద్‌లో కూడా ఓ వ్యక్తి 8 గజాల్లో రెండు అంతస్తుల భవనాన్ని నిర్మించి అందరికి షాకిచ్చాడు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఒక వ్యక్తి తన స్థలాన్ని ప్లాట్లుగా అమ్మారు. అందులో 8.8 గజాల స్థలం మిగిలింది.. ఆ స్థలంలో రెండు అంతస్తుల ఇల్లు కట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇది ఒక ప్రహరీలా కనిపిస్తున్నా, రెండంతస్తుల ఇల్లు. ఆ స్థలం ముందు భాగంలో 6 అడుగులు, వెనుకకు వెళ్లేసరికి 2 అడుగులు వెడల్పు ఉంది. పొడవు మాత్రం 20 అడుగులు ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో చిన్న ఆఫీసును, పైన బాత్రూమ్ అటాచ్ చేసిన రూమ్‌ను అద్దెకు ఇచ్చాడు. ఇలా ప్రతి గజాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

# వైజాగ్ నుంచి నేరుగా అబుదాబి

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ నుండి విదేశాలకు కనెక్టివిటీని పెంచేందుకు విశాఖపట్నం-అబుదాబి మధ్య విమాన సర్వీసులు ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్నాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ ఈ సేవలను వారానికి నాలుగు రోజులు నడపనుంది. జూన్ 15 నుండి విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య కూడా విమాన సర్వీసు ప్రారంభమవుతుంది. విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జులై 2 నుండి విజయవాడ నుండి కర్నూలుకు ఇండిగో విమాన సర్వీసును ప్రారంభించనుంది.ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు కనెక్టివిటీలో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం-అబుదాబి మధ్య అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 13 (శుక్రవారం) నుంచి ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య నడిచే ఈ విమానం సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో (వారానికి నాలుగు రోజులు).. విశాఖ విమానాశ్రయం నుంచి ఉదయం 9.45 గంటలకు బయల్దేరి వెళుతుందని పేర్కొన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో అబుదాబి నుంచి అదే రోజు మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి విశాఖపట్నంకు చేరుకుంటుందని తెలిపారు.అలాగే విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీసు జూన్ 15 నుంచి ప్రారంభంకానుంది. ఈ విమానం మధ్యాహ్నం 1.55కి విశాఖపట్నం చేరుకొని తిరిగి 2.25కి భువనేశ్వరకు వెళ్తుంది అన్నారు. ఇటు జూన్ 2 నుంచి విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మరోవైపు ఇండిగో విమానయాన సంస్థ జులై 2 నుంచి విజయవాడ నుంచి కర్నూలుకు విమాన సర్వీసును ప్రారంభించనుంది. దక్షిణ భారత సేల్స్ డైరెక్టర్ సౌరభ్ సచ్‌దేవా ఈ విషయాన్ని తెలిపారు.విజయవాడ నుంచి దుబాయ్, సింగపూర్‌లకు కూడా విమాన సర్వీసులు నడపాలని ఏపీ ఛాంబర్స్ కోరింది. గతంలో సింగపూర్‌కు ఇండిగో విమానాలు నడిపినప్పుడు మంచి స్పందన వచ్చిందని ఛాంబర్స్ గుర్తు చేసింది. ఈ మేరకు సౌరభ్ సచ్‌దేవా బృందం ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్‌రావుతో సమావేశమైంది. గతంలో ఇండిగో సింగపూర్‌కు విమానాలు నడిపినప్పుడు 80 శాతం సీట్లు నిండాయని గుర్తు చేశారు. దుబాయ్, సింగపూర్‌లకు విమాన సర్వీసులు చాలా అవసరమన్నారు. త్వరలో ప్రారంభంకానున్న ఈ సర్వీసుల ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయన్నారు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ కొత్త విమాన సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలో ప్రధాన టెక్ హబ్‌లలో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చు అన్నారు. ఇటు విశాఖ-భువనేశ్వర్ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతుంది అన్నారు.

## 'తల్లికి వందనం'.. 67 లక్షల మందికి రూ.10,091కోట్లు



**అమరావతి:** ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు. "సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళ్తుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

## కూటమి ఏడాది పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్

-మొదటిపేజీ తరువాయి

కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమే. కూటమి ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్నే అమలు చేశారు. దీనికి వాస్తవాలు, ఆధారాలతో వైఎస్సార్‌సీపీ పుస్తకాన్ని తెచ్చాం. ఐదు కోట్ల మంది ప్రజలకు చంద్రబాబు ఎలా వెన్నుపోటు పొడిచారో వివరించాం. ఆధారాలతో సహా అన్నీ ఈ పుస్తకంలో ఉన్నాయి. జగన్ పాలన రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తులాంటిది. కానీ, ఈ ఏడాది చంద్రబాబు పాలన అంతా చీకటిమయమే. చంద్రబాబు దుష్టపాలన మొత్తం బుక్ వేస్తే కనీసం 5వేల పేజీలు అవుతుంది. చంద్రబాబు దుష్ట పాలనకు ముకుతాడు వేయాలి. ఇంకా నాలుగేళ్లు ఉంది కదా అని ఆలోచించ కూడదు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయటం లేదని గట్టిగా ప్రశ్నించాలి. ఈ పుస్తకాన్ని అందరూ చదవాలి' అని కోరారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సభకు పేరు మార్పు

**అమరావతి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహించే సభకు 'సుపరిపాలన- తొలి అడుగు' పేరును రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. అంతకు ముందు సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. పేరులో మార్పులు చేసింది. ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రొటోకాల్ విభాగాన్ని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది, ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. కానీ, అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని శుక్రవారానికి వాయిదా వేశారు.

## ఏడాదిలో ఎంతో పరిణితి



**విజయవాడ :** నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాల తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్.ఏపీ భవిష్యత్తుతో ముడిపడిన నాయకుడు నారా లోకేష్. ఇంతింతై వటుదింతై అన్నట్టు నారా లోకేష్ తనను తాను ఆవిష్కరించుకున్నారు. ఇబ్బందులతోపాటు చిక్కుముళ్లను అధిగమించి భావి నాయకుడిగా ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకున్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగుదేశం పార్టీని నడిపించే సైనికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. టిడిపిని నడిపించే భావి నాయకుడిగా పార్టీలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోగలిగారు. ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ.. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. నిజమైన నాయకుడు ఇలా ఉండాలి అనే మాదిరిగా ప్రత్యర్థుల నుంచి సైతం అభినందనలు అందుకున్న నేత నారా లోకేష్.నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాలు తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ప్రస్తుతం రెడ్ బుక్ క్రియేటర్ గా ప్రతిపక్ష పార్టీలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు లోకేష్. లోకేష్ 1.0 ఒక ఎత్తు.. 2.0 అన్నది మరో ఎత్తు అన్నట్టు విశ్వరూపం చూపిస్తున్నారు. ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్రబాబును అనుసరిస్తూనే పాలిటిక్స్ లో తనకంటూ ఒక కొత్త వరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటి అంటే కుమారుడు వాట్సాప్ గవర్నెన్స్ ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.నారా లోకేష్ ను నిశితంగా పరిశీలిస్తే ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ గణనీయంగా పెరిగాయి అని ఒప్పుకోక తప్పని పరిస్థితి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. అందుకే తెలుగుదేశంలో భావి నాయకుడిగా లోకేష్ కీర్తించబడుతున్నారు. లోకేష్ ఇంటా గెలిచారు.. రచ్చ కూడా గెలుస్తున్నారు. అటు బిజెపి అగ్రనాయకత్వం సైతం లోకేష్ విషయంలో సానుకూలత ప్రదర్శిస్తోంది. ఏ నోటితో అయితే లోకేష్ వారసత్వ రాజకీయం పై మాట్లాడారో.. అదే నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విందుకు పిలిచారంటే లోకేష్ పరిమితి ఏ స్థాయిలో పెరిగిందో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే లోకేష్ టిడిపి భావి నాయకుడు. అందులో ఎంతవరకు అనుమానం లేదు. కానీ ఆయన కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

## సంపాదకీయం

# పదకొండేళ్లలో ఆర్థిక పతనం

ప్రధాని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయింది. ఆయన పాలన ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల చుట్టూ కొనసాగుతూ ఉంది. రక్షణ, రైల్వేలతో సహా అనేక రంగాల్లో ఎక్కువ విదేశీ పెట్టుబడులను అనుమతించడానికి మోడీ ప్రభుత్వం భారతదేశ విదేశీ పెట్టుబడి విధానాలను సరళీకరించింది. దేశ, విదేశీ బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అనుకూలంగా దేశఆర్థిక విధానాలు అమలు చేస్తున్నది. ఫలితంగా దేశంలో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ఉపాధి సమస్య తీవ్రంగా ఉంది. భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చేందుకంటూ దేశ, విదేశీ కంపెనీలు దేశంలో ఉత్పత్తులు తయారు చేయటాన్ని ప్రోత్సహించడానికి 2014 సెప్టెంబర్‌లో మోడీ ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' ప్రవేశ పెట్టింది. దీని ద్వారా విదేశీ కార్పొరేట్ సంస్థలు భారత మార్కెట్‌లో ఎక్కువ వాటాను స్వాధీనం చేసుకోవటానికి వీలు కల్పించింది. 'మేక్ ఇన్ ఇండియా' (%ఘీుఎవ అఅ ×అఎఖు%) లక్ష్యం తయారీ రంగం వృద్ధి రేటుని సంవత్సరానికి 12.14% పెంచటం, 2022 నాటికి జిడిపికి తయారీ రంగం వాటాను 25% పెంచటం. (తర్వాత దీన్ని 2025కి సవరించారు) 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో 100 మిలియన్ల అదనపు తయారీ ఉద్యోగాలు సృష్టించటం. వీటిని సాధించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 2022 నాటికి జిడిపి తయారీ రంగం వాటా 25 శాతానికి చేరుకుంటుందని అంచనా వేయగా, 2013-14లో 16.7% ఉండగా, 2023- 24 నాటికి 15.9 శాతానికి జిడిపి పడిపోయింది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించకపోగా, ప్రభుత్వ రంగ సంస్థల్లోని లక్షలాది ఉద్యోగాలు తొలగించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందినట్లు మోడీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. ఆర్థిక వ్యత్యాసాల్లోనూ, అప్పులు చేయడంలోనూ, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంలోనూ, పేదరికంలోనూ, ఉద్యోగాలు కల్పించకపోవటంలోను మోడీ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి మాత్రం వాస్తవం. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు జరుపుతున్న ఆర్థిక విధానాలు కేవలం శత కోటీశ్వర్లకు మేలు చేయగా, పేదలకు తీవ్ర సమస్యలు సృష్టించింది. 2015లో భారత్ లో శత కోటీశ్వర్లు 97 మంది ఉండగా, ప్రస్తుతం వారి సంఖ్య 210 కి చేరింది. దీన్ని గమనిస్తే దేశ సంపద పేదల దరి చేరలేదనేది సుస్పష్టం. ఒక శాతం భారత జనాభా వద్ద 40 శాతం సంపద ఉంటే, 50 శాతం ఉన్న పేద వర్గాల వద్ద కేవలం 3 శాతం సంపద ఉంది. మోడీ ఆర్థిక విధానాలు పేదలను పేదలుగానే ఉంచింది. 2011 నుంచి ప్రభుత్వం పేదరికం, ఉపాధిపై అధికార డేటా ప్రకటించక పోవటంతో భారత ఆర్థిక పరిస్థితులను అంచనా వేయటం సాధ్యం కావటం లేదు. భారత ప్రభుత్వ గణాంక సంస్థ పేదరికం, ఉపాధిపై నిర్వహించే సర్వేలు నమ్మదగినవి కావని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చే నాటికి దేశానికి రూ. 84 లక్షల కోట్ల అప్పు ఉంది. ఇందులో స్వదేశీ అప్పు రూ. 47.34 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు రూ. 37.4 లక్షల కోట్లు కాగా, 2025 నాటికి దేశం రూ. 224 లక్షల కోట్ల అప్పులకు చేరింది. ఇందులో స్వదేశీ అప్పులు రూ. 166.57 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు 57.4 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. మోడీ అధికారం చేపట్టిన తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో మన రూపాయి విలువ బాగా దిగజారింది. మోడీ అధికారంలోకి వచ్చే నాటికి అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్‌కు రూపాయి విలువ 60 రూపాయలుగా ఉంటే, మోడీ పాలనలో ఇప్పుడు 86 రూపాయలుగా ఉంది. తాజా లెక్కల ప్రకారం ఆహార సూచికలో ప్రపంచంలోని 127 దేశాల్లో భారత దేశం 105 స్థానంలో ఉంది. మోడీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో దేశ ఆకలి సూచిక స్కోరు 28.8 నుంచి 27.38కి మారింది. అదే కాలంలో పాకిస్తాన్‌లో స్కోర్ 29.8 నుండి 27.98 తగ్గింది. దేశ తలసరి ఆదాయంలో భారత్ 136వ స్థానంలో ఉండగా, అతిపేద దేశం శ్రీలంక 133వ స్థానంలో ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ 2024లో 6.5%తో అభివృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది. ఇది మరే ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల కన్నా ఎక్కువగా ప్రచారం చేయబడుతున్నది. అది వాస్తవం కాదు. 1987లో చైనా భారత ఆర్థిక ఆదాయం 0.27 ట్రిలియన్ల డాలర్లతో సమానంగా ఉన్నాయి. 2025 నాటికి భారత జిడిపి 4.19 ట్రిలియన్ డాలర్లు కాగా, చైనా జిడిపి 19.23 ట్రిలియన్ డాలర్లు. అంటే భారత్ కన్నా నాలుగు రెట్లు పైగా ఎక్కువ. ప్రస్తుతం చైనా తలసరి ఆదాయం 13,687 డాలర్లు కాగా, భారత తలసరి ఆదాయం 2,880 డాలర్లు మాత్రమే. పేదలకు ఈ ఆదాయం కూడా లేదు. దీన్ని గమనిస్తే భారత ఆర్థిక వ్యవస్థ పెరుగుదల వాస్తవ రూపంలో లేదని అర్థమవుతుంది. 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను పెద్ద ఎత్తున అమ్మకాలకు పెట్టారు. దీన్ని సమర్థించుకోవటానికి, ప్రభుత్వం వ్యాపారం చేయదని అది ప్రభుత్వ విధానం కాదని, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను అమ్మి ఆ డబ్బులను ప్రజాసంక్షేమానికి ఉపయోగిస్తామని చెప్పటంలో వంచన దాగి ఉంది. ప్రధాని మోడీ ఒక విషయాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ సంస్థలు, ఆస్తులు ప్రజా సంక్షేమం కోసం ఉన్నవే గాని లాభాల కోసం ఏర్పాటు చేసినవి కాదు. ప్రజా సంక్షేమం పట్టని మోడీ ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను బడా పెట్టుబడిదారులకు కారుచవకగా అమ్ముతున్నది. తొలి ఐదు సంవత్సరాల పాలనలో ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, ప్రభుత్వ సంస్థల్లో వాటాల విక్రయం ద్వారా 3 లక్షల కోట్ల రూపాయలను మోడీ ప్రభుత్వం పొందింది. మలి విడత పాలనలో 1.5 లక్షల కోట్లను పొందింది. ఈ విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను ప్రైవేట్ సంస్థల పరం చేస్తున్నది. మొండి పారు బకాయిల పేరుతో బడా పారిశ్రామిక వేత్తలు బ్యాంకులకు చెల్లించాల్సిన దాదాపు రూ. 14 లక్షల కోట్ల అప్పులను రద్దు చేయడం మోడీ ప్రభుత్వ విధానాలకు అద్దం పడుతున్నది. మోడీ ప్రభుత్వ విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. దేశంలో పని చేసే జనాభాలో 60% దాక వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ అందుకు విరుద్ధంగా రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు జరుపుతున్నారు. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించటానికి వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. మూడు వ్యవసాయ చట్టాల ద్వారా పంటల కొనుగోళ్ల నుంచి తప్పుకున్నట్లు ప్రకటించింది. రైతుల ఆందోళనతో మూడు చట్టాలు రద్దు చేసినా, వాటిని దొడ్డిదారిన అమలు చేస్తున్నది. విత్తనాలు, ఎరువుల, పురుగుమందుల ధరలు అరికట్టలేకపోయింది. గ్రామీణ గణాంకాల శాఖ 2021- సెప్టెంబర్ -10న ప్రకటించిన శాంపిల్ సర్వే ప్రకారం చిన్న రైతులకు వ్యవసాయం ద్వారా రోజు వారీ లభించే సగటు ఆదాయం 27 రూపాయలు. నెలకు 816 రూపాయలు. వ్యవసాయ ఆదాయంతోపాటు ఇతర మార్గాల ద్వారా వచ్చే ఆదాయం కలుపుకుంటే కుటుంబ ఆదాయం కొంత పెరుగుతుంది. 2012 -13 లో కుటుంబాల సగటు అప్పు రూ. 47 వేలు కాగా, నేడు రూ. 80 వేలకు పైగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో రూ. 2 లక్షలకు పైగా ఈ అప్పు ఉంది. అప్పుల ఊబి నుంచి బయటపడలేక 4 లక్షల దాకా రైతులు బలవన్మరణాల పాలయ్యారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాల వల్ల వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. గ్రామీణ, పట్టణ పేదలు, కార్మికులు ఉపాధికి దూరమవుతున్నారు. నిరుద్యోగం పెరుగుతూ ఉంటే, మరో పక్క సంపద కేంద్రీకరణ పెరిగింది. దేశం అప్పుల్లో కూరుకుపోయింది. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజల ఐక్యంగా ఉద్యమించాలి.

# అల్బినిజంపై అవగాహన ఆవశ్యకత



ప్రతి సంవత్సరం జూన్ 13న అంతర్జాతీయ అల్బినిజం అవగాహనా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. అల్బినిజం అనే అరుదైన జన్యుపరమైన వైకల్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ రుగ్మత కారణంగా బాధపడుతున్న వ్యక్తులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య, సామాజిక, మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పట్ల ప్రపంచ సమాజం గళమెత్తి, అల్బినిజం ఉన్నవారికి హక్కులు, గౌరవం, రక్షణ లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అల్బినిజం అనేది శరీరంలో మెలనిన్ అనే వర్ణ ద్రవ్యం తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల కలిగే స్థితి. మెలనిన్ చర్మానికి, కళ్ళకు, వెంట్రుకలకు రంగును ఇచ్చే పదార్థం. దీనిలో లోపం వలన బాధితుల చర్మం తెలుపుగా, జుట్టు పసుపు లేదా తెల్లగా, కళ్ళ నీలం లేదా గులాబీ రంగులో కనిపిస్తాయి. ఈ వ్యాధి కేవలం శారీరకంగా కాకుండా, భావోద్వేగ మరియు సామాజికంగా తీవ్రమైన ప్రభావాలను చూపుతుంది. అల్బినిజం అనేది ఒకే విధంగా ఉండదు. ఇందులో అనేక రకాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆక్యులోక్యూటేనియస్ అల్బినిజం అత్యంత సాధారణ రకం. ఇది చర్మం, కళ్ళు, వెంట్రుకలను ప్రభావితం చేస్తుంది. ఆక్యులర్ అల్బినిజం అనే రకం ప్రధానంగా కళ్లను మాత్రమే ప్రభావితం చేస్తుంది. ఇది ఒక వైరుధ్యమయమైన నిజం -అల్బినిజంతో బాధపడేవారికి, సమాజంలో వారి ప్రత్యేక స్వభావం వల్ల మానసికంగా తీవ్ర ఒత్తిడులు ఎదురవుతున్నాయి. చర్మం తెల్లగా ఉండటం వల్ల వారు ఇతరులకంటే భిన్నంగా కనిపించడం వల్ల బాల్యం నుంచే వారికి వివక్ష, తక్కువ చూపు, హింస ఎదురవుతుంది. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ఈ స్థితి మూఢనమ్మకాలకు గురై హింసాత్మకంగా మారింది. అక్కడ అల్బినిజం ఉన్నవారి శరీర భాగాలను తంత్ర శక్తుల కోసం వాడతారని నమ్మకం ఉంది. వీటిని అరికట్టడం కోసం ఐక్యరాజ్య సమితి 2013లో ప్రత్యేకంగా చర్యలు చేపట్టి, 2015లో జూన్ 13ను అంతర్జాతీయ అల్బినిజం అవగాహనా దినంగా ప్రకటించింది. అల్బినిజం ఉన్నవారు అనేక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతుంటారు. ముఖ్యంగా కంటి సమస్యలు - అస్టిగ్మాటిజం, నిస్టాగ్మస్, దృష్టి లోపం, కాంతి పట్ల అధిక స్పందన - ఎక్కువగా కనిపిస్తాయి. వీరు సూర్య కిరణాలకు మరింత సున్నితంగా ఉంటారు, దీంతో సన్‌బర్న్, చర్మ క్యాన్సర్ వంటి ప్రమాదాలు ఎక్కువ. వీటికి తోడు, వారు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, తక్కువ ఆత్మవిశ్వాసం, సమాజానికి దూరంగా ఉండే మానసిక స్థితి మరింత బాధాకరం. ప్రపంచంలో సగటుగా ప్రతి 17,000 నుంచి 20,000 మందిలో ఒకరికి అల్బినిజం ఉంటుంది. అయితే టాంజానియా వంటి దేశాల్లో ఇది మరింత అధికంగా ఉంది - సుమారు 1:1,400 జనాభాలో ఒకరికి ఇది ఉంటుంది. అల్బినిజంతో బాధపడే వారిపై హింసాత్మక దాడులు జరిగే అధికశాతం కేసులు ఆఫ్రికా ఖండంలోనే నమోదవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా, ఈ దినోత్సవం ద్వారా తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలు: అల్బినిజంపై సరైన అవగాహన కల్పించాలి. వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత సన్‌స్క్రీన్, కళ్లద్దాలు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి. విద్యా రంగంలో ప్రత్యేక శిక్షణా పద్ధతులు, దృష్టి ఆధారిత ఉపకరణాలు అందించాలి. చట్టపరంగా వారి హక్కులను నిర్ధారించాలి. సమాజంలో సమానత్వం, గౌరవం కల్పించే విధంగా చైతన్యం కల్పించాలి. ఇది ఒక రోజు వేదిక మాత్రమే కాదు - ఇది ప్రతి ఒక్కరికి బాధితుల బాధను అర్థం చేసుకునే, మార్పు కోసం ముందడుగు వేయాల్సిన రోజు. అల్బినిజం ఉన్న వారు మానవాళిలో భాగమే. వాళ్లు కూడా సమాజంలో గౌరవంతో, భద్రతతో జీవించ గలగాలి. మనం అందరం కలిసి - అవగాహన, ఆమోదం, సహానుభూతి ద్వారా - ఒక సమానతాభిమాన సమాజాన్ని నిర్మించాలి. తెలుపు రంగు లోపం కాదు.. అది ప్రత్యేకత. ఆ ప్రత్యేకతను గౌరవించడమే మన బాధ్యత.

# గతతరాల వారసత్వం కుట్టుమిషన్



ప్రపంచాన్ని శ్రమతో అలంకరించిన అనేక ఆవిష్కరణలలో కుట్టు యంత్రం ఒక గొప్ప మానవ ప్రయత్నానికి చిరుగుర్తుగా నిలిచింది. ప్రతి సంవత్సరం జూన్ 13న జరుపుకునే జాతీయ కుట్టు యంత్రం దినోత్సవం ఈ పరికరం పట్ల మన కృతజ్ఞతను వ్యక్తపరచే ఒక ముఖ్యమైన సందర్భం. ఇది కేవలం ఒక యంత్రం మాత్రమే కాదు, ఒక విప్లవాత్మక మార్పు ప్రతీక. మానవ చరిత్రలో చేతివృత్తుల ప్రాధాన్యం తగ్గిపోకుండా, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సామర్థ్యాన్ని కలిగిన కుట్టు యంత్రం సామాజిక, ఆర్థిక, సాంకేతిక రంగాలలో గొప్ప పునర్నిర్మాణానికి నాంది పలికింది. కుట్టు యంత్రం చరిత్ర 18వ శతాబ్దానికి చెందింది. 1790లో థామస్ సెయింట్ అనే ఇంగ్లండ్‌కు చెందిన వ్యక్తి తొలిసారిగా కుట్టు యంత్రానికి పేటెంట్ దాఖలు చేశాడు. 1846లో ఎలియాస్ హవ్ అభివృద్ధిపరిచిన లాక్‌స్టిచ్ యంత్రానికి పేటెంట్ దక్కగా, 1851లో ఐజాక్ సింగర్ రూపొందించిన వినియోగ-అనుకూల మోడల్ యంత్రం వాణిజ్యంగా విస్తరించి ప్రపంచాన్ని ఆకర్షించింది. 1860 నాటికి అమెరికాలోనే దాదాపు 20 లక్షల యంత్రాలు అమ్ముడయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, 2023 నాటికి కుట్టు యంత్రాల మార్కెట్ విలువ రూ. 72,000 కోట్ల (9 బిలియన్ డాలర్లు)కు పైగా ఉంది. ఇందులో భారతదేశ వాటా దాదాపు 12 శాతం. ఇండియన్ సెయింగ్ మిషన్ మార్కెట్ 2024 నాటికి రూ. 8,000 కోట్ల విలువ దాటిందని ఫిక్కీ నివేదిక చెబుతోంది. భారతదేశంలో టెక్స్‌టైల్ అండ్ అపారెల్ రంగం అత్యంత ఉపాధి కలిగించే రంగాలలో ఒకటి. భారత్?లో సుమారు 4.5 కోట్ల మంది టెక్స్‌టైల్ రంగంలో నేరుగా పని చేస్తుండగా, వీరిలో కనీసం 80 లక్షలమంది కుట్టు, అల్లిక, ఎంబ్రాయిడరీ తదితర చిన్న పరిశ్రమలతో జీవిస్తున్నారు. జాతీయ సాంపిల్ సర్వే సంస్థ 2019 నివేదిక ప్రకారం, ఈ రంగంలో 65 శాతం మంది మహిళలే. అహ్మదాబాద్, లక్నో, కాన్ పూర్, తిరుప్పూర్, ఎరోడ్, బెంగళూరు, సూరత్ వంటి నగరాలు శ్రమ ఆధారిత గార్మెంట్స్ కేంద్రాలుగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల శాఖ గణాంకాల ప్రకారం, రాష్ట్ర వ్యాప్తంగా 2023 నాటికి సుమారు 1.2 లక్షల మంది చిన్న టైలరింగ్, కుట్టు పనుల ద్వారా ఉపాధి పొందుతున్నారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నల్గొండ ప్రాంతాల్లో మహిళల ఆధ్వర్యంలో నడిచే సూచి పరిశ్రమలు, స్వయం ఉపాధి కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా మిషన్ భగీరథతోపాటు మిషన్ కాకతీయ పరిధిలో మహిళా సంఘాల ద్వారా ఉషా ఇంజనీరింగ్, సింగర్ సంస్థల సహకారంతో పలు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో వైఎస్సార్ విద్యా కానుక, జగ్గన్న వసతి దీవెన పథకాల క్రింద స్కూల్ యూనిఫాం తయారీకి వేలాది మంది మహిళలు గృహస్థాయిలో పని చేస్తున్నారు. విశాఖపట్నం, కర్నూలు, తెనాలి, చిత్తూరు వంటి ప్రాంతాల్లో సుమారు 60,000 మంది పైగా మహిళలు కుట్టు ఆధారిత ఉపాధితో జీవిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ గణాంకాలు సూచిస్తున్నా యి. ఆధునిక యుగంలో మానవ కృషికి తోడుగా యాంత్రిక పరిజ్ఞానం కుదిరినట్లు, కుట్టు యంత్రాల తయారీలోనూ నూతన మార్గాలు రూఢమవుతున్నాయి. కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ యంత్రాలు, ఆటోమేటిక్ స్టిచింగ్ మోడల్స్, డిజిటల్ ఫ్యాబ్రిక్ కట్టింగ్ సిస్టమ్స్ రూపుదిద్దుకుంటున్నాయి. 2023లో భారత్‌లో మాత్రమే డొమెస్టిక్ గృహ వినియోగ కుట్టు యంత్రాల అమ్మకాలు దాదాపు 12 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి, అందులో 40% ఉషా, 25% సింగర్, 15% బ్రదర్ బ్రాండ్లు మార్కెట్‌ను ఆక్రమించాయి. కుట్టు యంత్రం ఒక పరికరం మాత్రమే కాదు. అది మన కుటుంబాల్లో గత తరం వారసత్వానికి గుర్తు. నానమ్మ చేతుల బరువు, అమ్మ శ్రమలోని ప్రేమ, తమ సొంత దుస్తులను కుట్టుకునే క్షణాల్లోని ఆత్మగౌరవం ౹ ఇవన్నీ కుట్టు యంత్రంలో లీనమై ఉంటాయి. ఇది ఒక సాధనమే అయినా, జీవన వేదికను రూపొందించగల సామర్థ్యం కలిగిన శక్తి. జాతీయ కుట్టు యంత్రం దినోత్సవం మనం రోజూ చూసే కానీ గుర్తించని ఓ సాధనాన్ని గౌరవించేదిగా మారాలి. ఈ రోజు మనందరం మన కుట్టు యంత్రాలను పరిశుభ్రం చేసి, ఒక చిన్న పనితనం చేయడం ద్వారా మన సృష్టిశక్తికి గౌరవం తెలపవచ్చు. ఎందుకంటే అది కేవలం బట్టలు కుట్టే యంత్రం కాదు ౹ అది జీవితాన్ని కుట్టే మేధో సాధనం.

# అజాగ్రత్తే అగ్నిప్రమాదాలకు కారణం

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియ చేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాల వుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించిన ప్పుడు కంగారు, అయోమ యానికి గురికా కుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమ ర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చా లి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించ టానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచార మందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటు కున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

# కేంద్రలో రాష్ట్రంలో ప్రజా వంచనపాలన సాగుతోంది

**పిసిసి ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్ రెడ్డి**
**తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీని ప్రకటించిన అధ్యక్షుడు గౌడపేర చిట్టి బాబు**





**జూన్ 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజావంచన పాలనలు కొనసాగుతున్నయని పిసిసి ప్రధాన కార్యదర్శి ఈద సుధాకర్ రెడ్డి ఆరోపించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టి బాబు గురువారం నగర నూతన కమిటీని ప్రకటించారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈవీఎంలను అడ్డుపెట్టుకొని బిజెపి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అధికారంలోకి వస్తోందని ఆయన విమర్శించారు. దేశంలో తమను మించిన దేశభక్తి పరాయణులు లేరని చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతోందని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రజా సమస్యలు పెరిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ప్రజలు అవస్థలు పడుతున్నారని వారికి అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని వివరించారు. ఇందులో భాగంగానే ప్రజా సమస్యలపై చిత్త శుద్ధితో పోరాటాలు చేయడానికి నూతన నగర కమిటీని ఏర్పాటు చేశామని తెలియజేశారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పార్థసారధి రెడ్డి, గౌడుగు చింతల గోపి, నాగరాజు యాదవ్, పివి రమేష్, ప్రధాన కార్యదర్శులుగా తలారి గోపీచంద్, కె చంగల్ రాయులు, పలమందల శివకుమా ,ర్ కే మహేష్ బాబు, కృష్ణమూర్తి, కార్యదర్శులుగా జి. మోహన్, పి జగపతిబాబు, జయకుమార్, సైమన్ చక్రి, శివశక్తి, టి మణికంఠ, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కే దవన్ కళ్యాణ్, మందల సాయి, కార్యవర్గ సభ్యులుగా కే వినోద్ కుమార్, ఎం వాసు, రాజగోపాల్, ఎస్సీ విభాగం చైర్మన్గా వై నవీన్ కుమార్, ఎస్టీ విభాగం చైర్మన్ గా కె ధనంజయ కుమార్, అసంఘటిత రంగ వర్కర్ల ఉద్యోగుల కాంగ్రెస్ కమిటీ చైర్మన్గా దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం చైర్మన్గా పి సలీముల్లా లను నియమించడం జరిగిందన్నారు. పిసిసి అధ్యక్షురాలు శ్రీ షర్మిల గారి ఆదేశాల మేరకు ఏర్పాటైన ఈ నూతన కమిటీ నగరంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టి, మైనారిటీలకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. నూతనంగా ఎంపికైన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి నియామక పత్రాలను అందజేశారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందని ఆరోపించారు. ఏడాది పాలనలో కూటమి నాయకులు బాగుపడ్డారే తప్ప ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని తెలియజేశారు. తిరుపతి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన చెప్పారు. పిసిసి ఉపాధ్యక్షుడు రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజధాని అమరావతిపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర పురోగతికి సహకరించాలి తప్ప విద్వేషాలు రెచ్చగొట్టడం మంచిది కాదన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నగర నూతన కమిటీ మరింత ఉత్సాహంగా ప్రజల పక్షాన నిలబడాలని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని పిలుపునిస్తూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి సింధుజ పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రతినిధి సిద్దయ్య, డి సి సి ప్రధాన కార్యదర్శి కళందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, తిరుపతి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ముస్లిం తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసం ఆరాటం తప్ప- హామీల అమలుకు చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**ఏఐటీయూసీ**
**ఇది మంచి ప్రభుత్వం కాదు మందిని ముంచే ప్రభుత్వం**
**సూపర్ సిక్స్ హామీలకు పెట్టింది పంగనామాలు**
**విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు- ప్రైవేటీకరణ విరమించుకోవాలి**
**తొలగించిన కాంటాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి**
**హరినాథ్ రెడ్డి పిలుపు**




**జూన్ 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు ఏఐటియుసి జాతీయ సమితి పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాలని తొలగించిన కాంటాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ప్రధానమైన నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ రెడ్డి గారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా 32 మంది ప్రాణాల బలిదానంతో నిర్మించిన విశాఖ ఉక్కును కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా ప్రైవేటు పెట్టుబడిదారులకు అమ్మడమే పనిగా పెట్టుకున్నారని అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో విశాఖ ఉక్కును అమ్మే ప్రయత్నం శరవేగంగా జరుగుతోందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు సాగిస్తున్న పోరాటానికి రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు మద్దతుగా నిలిచాయని అలాగే ఏఐటియుసి జాతీయ సమితి ఈరోజు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రాలు అందించడం జరుగుతుందని ప్రధానంగా విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకుండా ఆపాలని సొంత గనులు కేటాయించాలని అందులో పనిచేస్తున్న 4200 మంది కాంటాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో గల భూములను అదానికి అప్పజెప్పాలన్న ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం నరేంద్ర మోడీ అనుసరించే కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో సెర వేగంగా అమలుపరుస్తున్నారని బ్రిటిష్ కాలము నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతోందని ఎనిమిది గంటల పని విధానాన్ని కోల్పోయి 12 గంటలు 15 గంటల పని విధానం అమలులోకి రానున్నదిని అందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్రవేయడం చాలా సిగ్గుచేటని ఆయన అన్నారు అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 100 రోజులు గడిచి గడవకనే ఇది మంచి ప్రభుత్వమని గ్రామ గ్రామాన సభలు పెట్టి సంకలు గుద్దుకున్నారని ఈరోజుటికి ఏడాది కావస్తున్న ఇది మంచి ప్రభుత్వం కాదు మందిని ముంచే ప్రభుత్వంగా తయారైందని సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారని ఇచ్చిన హామీలకు పంగనామాలు పెట్టారని రాష్ట్ర ప్రజల చెవిలో పువ్వులు పెడుతూ ఇచ్చిన హామీలకు పంగనామాలు పెడుతూ తప్పుడు ప్రచారాలతో ఐదు కోట్ల ఆంధ్ర ప్రజానీకాన్ని మోసం చేస్తూ పబ్బం గడు పుకోవడమే పనిగా పాలన కొనసాగిస్తున్నారని చిరు ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెరగటం లేదని కార్మికుల జీతభత్యాలు పెరగటం లేదని ఉద్యోగ ఉపాధికి రక్షణ లేకుండా పోతుందని నిరుద్యోగ భృతికి పంగనామాలు పెట్టారని మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు గాలికి వదిలేసారని కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ లేబర్ కోడ్ ల రద్దు చేయాలని జూలై 9 వ తారీఖున జరిగే సార్వ త్రిక సమ్మెలో యావత్తు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని దేశ ప్రజానీకం మరీ ముఖ్యంగా రాష్ట్రంలో పేద ప్రజానీకం మద్దతుగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య సిపిఐ నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథం ఏఐటీయూసీ నాయకులు శ్రీరాములు సిహెచ్ శివకుమార్ కేవై రాజా ఎన్ డి రవి. గోవిందస్వామి శ్రీనివాసులు వెంకటేష్ సురేష్. నాగరాజు పద్మనాభరెడ్డి దాము. ఎం ఆర్ పల్లి శ్రీనివాసులు. మహేంద్ర వరలక్ష్మి కార్తీక్ మునీంద్ర చంద్రకళ సుబ్బరాజు రమణ శ్రీనివాసులు సుబ్బరాజు అల్లా బకాస్... తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య మంత్రి ఉప ముఖ్య మంత్రి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఫోటోలకు పాతపట్నం తెలుగు తమ్ముళ్లు పాలాభిషేకం..





**పాతపట్నం జూన్ 12 ప్రజా జ్యోతి న్యూస్..** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు పాతపట్నం నియోజవర్గ కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నియోజవర్గం ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు.

## సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తా



**ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్**

**కొవ్వూరు/తాళ్లపూడి,జూన్12, ప్రజాజ్యోతి న్యూస్** గత వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్సీ అనంత బాబు అత్యంత క్రూరంగా తన డ్రైవర్ దళిత యువకుడైన వి.జి. సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసిన నేపథ్యంలో గురువారం సుబ్రమణ్యం తల్లి దండ్రులను గొల్లల మామిడాల లోని బాదిత నివాసంలో పరామర్శించిన రాష్ట్ర కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి కె.ఎస్. జవహర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా ఉన్నటువంటి వ్యక్తి హత్య చేయటం హేయమని అన్నారు. కుటుంబ సభ్యుడిని కోల్పోయిన వారి పరిస్థితి, వారి జీవనోపాధి గురించి వాకబు చేశారు. బాధితులకు కనీసం ఇల్లు లేకపోవడం, కేటాయించిన స్థలంలో నిర్మాణ విషయంలో ఇబ్బందులు ఎదురవటం గురించి తహసీల్దార్, శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి ని అడిగి తెలుసుకుని ఆ సమస్య సత్వరమే పరిష్కారమయ్యేలా కృషి చేయమని ఆదేశించారు. సుబ్రహ్మణ్యం తల్లికి ఉపాధి అవకాశం కల్పించాలని కమిషన్ తరపున ఆదేశాలు ఇచ్చారు. సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఆదుకోవటం కోసం కమిషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుందని జవహర్ తెలిపారు. మొదటి నుంచి ప్రత్యేకమైన శ్రద్ధతో సుబ్రహ్మణ్యం హత్య కేసుని రీ-ఇన్వెస్టిగేట్ చేయటం అదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, లీగల్ టీమ్ ని కూడా ప్రత్యేకంగా నియమించిందని అన్నారు. వారి కుటుంబానికి అండగా నిలబడ్డ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ ని జవహర్ అభినందించారు. అండగా ఉన్న వారిని అభినందించటం అండగా ఉండే విధంగా సహకరించటం ఈ రెండు కమిషన్ యొక్క బాధ్యతని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ తెలియజేశారు

సుపరిపాలన ఏడాది పూర్తి చేసుకున్న
కూటమి ప్రభుత్వం.
శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి
**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 12** సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా



పోలవరం నియోజకవర్గం చేగొండపల్లి గ్రామంలోని టిడిపి క్యాంప్ ఆఫీస్ లో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో చేగొండపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి విజయవంతం చేశారు. శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ... వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం గా పెంచిన పెన్షన్ తో పాటు నేరుగా ఇంటి వద్దనే ఒకటో తారీకు లోపల ఇస్తున్నారని, దీపం పథకం కింద మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని, ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం పలు రకాల అభివృద్ధి పనులు పూర్తి చేశారు, తల్లికి వందనం విడుదల కానున్న సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి తల్లికి ఆమె అభినందనలు తెలియజేశారు. ఇకనుంచి మరింత అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు

వేదంగి పాలెం అంగన్వాడి కేంద్రంలో
సామూహిక అక్షరాభ్యాసం
పాలకొల్లు జూన్ 12.ప్రజాజ్యోతి ( కొట్టి రామం). పాలకొల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వేదంగి పంచాయతీ పరిధిలోని వేదంగి పాలెం అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా



చేరిన చిన్నారులకు గురువారం గ్రామ సర్పంచ్ సి హెచ్ పద్మ పార్వతి శారద సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వము అంగన్వాడి కేంద్రాలకు తమ చిన్నారులను తల్లులు విధిగా పంపాలని అన్నారు. చిన్నారుల పట్ల అంగన్వాడీ టీచర్, ఆయా తగు శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు వేదంగి పరిధిలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

వికసిత కృషి సంకల్ప అభియాన్ పై
రైతులకు అవగాహన కార్యక్రమం
తాళ్లపూడి, జూన్12, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్ళపూడి మండలం, మలకపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రుచిత ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా సమావేశం



నిర్వహించారు ప్రధాన శాస్త్రవేత్త డా. కె. సరళ మాట్లాడుతూ సాంకేతిక ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని అని ప్రభుత్వ పథకాల సరైన వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు మట్టినిలో ఉన్న పోషక తత్వాలు, వివిధ అంశాలను సాయిల్ హెల్త్ కార్డు ద్వారా రైతులు తెలుసుకోవచ్చు నని అన్నారు. ఈ సమాచారాన్ని ఆధారంగా సరైన ఎరువులు వినియోగాలు పంటల ఎంపిక తదితర నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపారు. పూల పరిశోధన కేంద్ర శాస్త్రవేత్త శిరష తాడిగిరి మాట్లాడుతూ సాగుపై విస్తృతంగా వివరించారు. వీటితోపాటు పంట వైవిధ్యం తీసుకురావడంద్వారా ,రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చునని సూచించారు. రఘునందన్ మాట్లాడుతూ వరి, అరటి, కంద పంటలలో రక్షణ చర్యలు ఎలా అవలంబించాలో వాటి నియంత్రణ పద్ధతులపై సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో, గ్రామఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు వార్డు సభ్యులు చెరుకూరి వెంకట్రావు, మాజి సర్పంచ్ మద్దిపాటి ప్రకాశరావు, గ్రామ ఉద్యాన సహాయకుడు సాగర్, మరియు రైతులు పాల్గొన్నారు

## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి. నాగేంద్ర



**తాళ్లపూడి,జూన్12, ప్రజాజ్యోతి న్యూస్** గుజరాత్ అహ్మదాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి లండన్ కి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేక్ ఆఫ్ అయిన 9 నిమిషాలలోనే కూలిపోవడం చాలా బాధాకరం అని తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు విమానంలో ప్రయాణిస్తున్న 242 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది తోపాటు విమానం కూలిన ప్రాంతంలో ఉన్న హాస్టల్ విద్యార్థులకు కూడా ప్రమాదం జరగడం దురదృష్టకరం అని జరిగిన ఈ ఘోర విషాద ఘటనలో ప్రాణ నష్టం భారీగా జరిగిందని తెలుస్తుంది అని ప్రపంచంలో ఇంతవరకు జరిగిన విమాన ప్రమాదాలలో అత్యంత రెండవ భారీ ప్రమాదం అని. మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు క్షతగాత్రులు త్వరతగతిన కోలుకోవాలని భగవంతుని కోరుతున్నానని తెలిపారు ఈ ప్రమాదానికి సంతాపంగా రేపు తూర్పుగోదావరి జిల్లాలో జరగాల్సిన బీజేపీ అన్ని కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపండి


ట్రూ ఆఫ్ చార్జీలు,ఇంధన సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి
స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ పోస్టర్లను ఆవిష్కరించిన సిపిఎం నాయకులు



**బద్వేల్ జూన్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం నాడు స్థానిక సుందరయ్య భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని ఇచ్చిన హామీ అమలుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని,ఇది దుర్మార్గమని,సెకి ఒప్పందాన్ని రద్దు చేయడానికి అవసరమైన క్లాజు ఉన్నదని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నా దాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, పసుపుల మోక్షమ్మ, షేక్ కైరున్ బీ, చెప్పాలి సుబ్బరాయుడు,శివ, అనంతమ్మ, శాఖా కార్యదర్శులు మూరా ప్రసాద్, ఊటుకూరు బాలమ్మ, షేక్ మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం చరిత్రను తిరగ రాస్తూ అభివృద్ధి బాటలో ఎమ్మెల్యే ఎంజీఆర్..

**పాతపట్నం, జూన్ 12 ప్రజా జ్యోతి న్యూస్:** ఏ రాజకీయ నేపథ్యము లేని సామాన్య కుటుంబంలో జన్మించి అంచలంచెలగా ఎదిగి ప్రజా సేవా మానవ సేవగా భావించి ప్రజల కష్టాలను తీర్చి వారికి తన సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించి పేదవాని గుండెచప్పుడుగా మారి ఎవరికీ ఏ కష్టం వచ్చిన నేనున్నాను అంటూ ప్రజలకు భరోసా కల్పించి విమర్శకులకు కంటిలో నలుసుగా మారి ఒక రాజకీయ శక్తిగా ఎదిగి సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత దగ్గరై తొలిసారిగా పాతపట్నం శాసన సభ్యునిగా పాతపట్నం చరిత్రను తిరగ రాస్తూ అఖండ మెజార్టీతో ఎన్నికై నాటినుండి ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అవకాశం దొరికిన ప్రతిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దగ్గర పాతపట్నం నియోజకవర్గంలో సుదీర్ఘకాలం పాటు నెలకొన్న పలు సమస్యలను ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి వద్ద ప్రస్తావిస్తూ పాతపట్నం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి అధిక మొత్తంలో నిధులు రాబడుతూ ఈ సంవత్సరం కాలంలో ఐదు మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పవన్ కళ్యాణ్ అభిమాని పాత్రునిగా మారి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఏడాదిలో 650 కోట్లు పనులు చేపట్టారు. ముఖ్యంగా మెలియాపుట్టి ఐటిడిఏ గిరిజన గ్రామాల్లో రహదారులు దృష్టిసారించి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్నారు.అందరివాడుగా గోవిందరావు ప్రజలతో మమేకమై ప్రజల మధ్యన ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు.




## ఘనంగా టిడిపి మండల అధ్యక్షులు నామన రమేశ్వరరావు జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి, జూన్12, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నామన. పరమేశ్వర రావు పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా ఆయన అభిమానులు నిర్వహించారు. గురువారం పరమేశ్వరరావు సోదరుడు నామన.రవి ఆధ్వర్యంలో కేకు ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా. ఎన్.పి.ఆర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు అండదండగా ఉంటూ తనదైన శైలిలో ఉన్నతమైన రాజకీయ నేతగా ఎదిగారని అన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని వారు కోరారు. ఈ పుట్టినరోజు వేడుకలలో జడ్డు శ్రీను, గుండుబోగుల. ప్రసాద్, తోరం పోసిబాబు, సంగిశెట్టి .సత్తిబాబు, వెంపా. వినోద్ కుమార్, దూళ్ళ.నాగు ,గోలి మణికంఠ, మోహన్,ఉప్పే కేదారి, కడలి కిరణ్, చెరుకువాడ శ్రీరాములు, బండారు అంజి, మెట్ట సూర్యనారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

## పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ప్రారంభించిన సర్పంచ్ బేబీ.

**పోడూరు /ఆచంటజూన్12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆచంట మండలం, వల్లూరు గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన, గ్రామ సర్పంచ్ నేలపూడి బేబీ ముఖ్యతిధిగా విచ్చేసి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకముగా ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం డొక్కా సీతమ్మ సన్నబియ్యం పథకం సర్పంచ్ ప్రారంభించారు.అనంతరం విద్యార్థుల కు బుక్స్ పంపిణి చేశారు . ఈ కార్యక్రమం లో ముఖ్యతిధులుగా వైస్ ఎంపీపీ తాళం శ్రీనివాస్, ఎంపీటీసీ ఆరిమిల్లి సుబ్బారావు,గ్రామం ఉపసర్పంచ్ గెద్దాడ శ్రీనివాస్ జనసేన జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్, జనసేన గ్రామ అధ్యక్షులు కడిమి ఉమా మహేశ్వర స్వామి, జనసేన మండల ఉపాధ్యక్షులు తోట అది నారాయణ,బీజేపీ నాయకులు హరి శివరామకృష్ణ, విద్యాకమిటి చైర్మన్ జోగి జాన్సన్, టీడీపీ మండల కార్యదర్శి ఏడిద శ్రీనివాస్, జనసేన నాయకులు దివి సాయి మొదలగువారు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అంటేనే రైతులకు మేలు చేసే ప్రభుత్వం

గుమ్మనూరు ఈశ్వర్



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం శాసనం సభ్యులు . గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి మండలం దేవరపల్లి గ్రామం నందు ఏర్పాటు చేసిన రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ ని దేవరపల్లి గ్రామ కూటమి నాయకులు తప్పేట్లతో బాణా సంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికి తమ భుజాలమీద మోసారు. అనంతరం వేదిక మీద గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ నేను నిన్ననే పామిడి మండలం లో పర్యటించడం జరిగింది కానీ నా మీద అభిమానం తో నాయకులు కార్యకర్తలు నాకు ఘన స్వాగతం పలకడం నా అదృష్టం, నా మీద మీ ప్రేమ అభిమానం ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు, గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఈరోజు ఈకార్యక్రమం రైతన్న మేలు కోరుతూ వేరుశనగ కాయలు 40% సబ్సిడీ తో నాణ్యమైన వేరుశనగ కాయలు ఇవ్వడం జరుగుతుంది అని కాబట్టి రైతులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంటలు బాగా పండించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు.. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యాకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారిని దర్శించిన మైసూర్ డివిజన్

రైల్వే డిఆర్ఎం ముదిరాజ్ వట్టల్ వీరి సతీమణి సుదిష్ణ సేన గుంటూరు రైల్వే డివిజన్ డిఆర్ఎం



**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీశ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం లో గురువారం మైసూర్ రైల్వే డివిజన్ డిఆర్ఎం మరియు గుంటూరు రైల్వే డివిజన్ డిఆర్ఎం ముదల్ విట్టల్, సుధీష్ణ సేన దంపతులు ఇరువురు డిఆర్ఎంలు కావడం విశేషం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాలును దర్శించి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి అర్చకులు రాకేష్ స్వామి ప్రత్యేక పూజలు కుంకుమార్చన సేవలు చేయడం ఆలయ ధర్మకర్తలు తలారి పరశురాముడు శకుంతలమ్మ దంపతులచే డిఆర్ఎం దంపతులకు స్వామి వారి వస్త్రం చిత్రపటం తీర్థప్రసాదాల తో శాలువాతో సన్మానం చేయడం జరిగినది. అనంతరం ముదిల్ విట్టల్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ పుణ్యక్షేత్రాలలో ఇలాంటి దైవ మూర్తుల విగ్రహ ప్రతిమలు చూడలేదని చాలా ఖుషి గా ఉంది అని మనసుకు ఆనందా న్ని సంతోషాన్ని ఇచ్చింది. ఆలయ ట్రస్ట్ వారు ఎంతో ప్రేమను చూపారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఆలయ ప్రచార కార్యదర్శి సుధాకర్ రైల్వే రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చాలా సంతోషం ఈరోజు డీఆర్ఎం దంపతులు రావడం ఆలయంలో ఉన్న దేవుళ్ళ అందరినీ దర్శించి వారు ఇది మాకు మధురానుభూతిగా మాకు స్వీట్ మెమోరీగా ఉంటుందని తెలపడం చాలా సంతోషం మేము మా వంతు సహకారం అందిస్తామని తెలపడం వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం పిఏ మురళి,ఓంశాంతి ప్రసాద్, శశివర్ధన్,మురళి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా...

అభిమానులు, కార్యకర్తల, మధ్య కేక్ కట్ చేసిన ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 12** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా పోలవరం మండలం పోలవరం లో అభిమానులు కార్యకర్తలు మధ్య కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిన నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని వృద్ధులకు వితంతువులకు, వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం గా పెంచిన పెన్షన్ తో పాటు నేరుగా ఇంటి వద్దనే ఒకటో తారీకు లోపల ఇస్తున్నారని, దీపం పథకం కింద మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని, ఈరోజు ఆడబిడ్డలకు తల్లికి వందనం కూడా శ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బ్యాంకు ఖాతాలో జమచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. చిన్ని, నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్, పాపోలు. గణపతి రత్తయ్య మంగిన వెంకటరమణ, కుంచే దొరబాబు ఆకుల. రాజా నునకాని. సబ్బవరపు. శ్రీరామ్మూర్తి, రాంబాబు కోడి. శ్రీనివాస్ నల్ల. రాంబాబు పిల్లి. నాగరాజు, పోతుల. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా థింక్ ఇన్ఫినిటీ స్కూల్ ప్రారంభం...




**జూన్ 12, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** థింక్ ఇన్ఫినిటీ స్కూల్, పాడిపేట నూత్రన పాఠశాల ప్రారంభోత్సవ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథిగా కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి హాజరై హ్కాల్ ప్రారంభోత్సవానికి ఆశీర్వచనాలందించారు.ఈ సందర్భంగా స్వామిజీ విద్యయొక్క పరమార్థాన్ని వివరిస్తూ, విద్యార్థులు నైతికత, సంప్రదాయ విలువలు ఆధునిక విజ్ఞానాన్ని సమన్వయంగా అభ్యశించాల్సిన అవసరాన్ని వ్యక్తం చేశారు. స్కూల్ చైర్మన్ వెంకట్ చివుకుల, అతిథులకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తు తరాలకు ఉన్నత స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో ఈ పాఠశాల స్థాపించబడిందని తెలియజేశారు. ప్రీన్సిపల్ చక్రవర్తి సందీప్, స్కూల్ విద్య, భవిష్యత్ ప్రణాళికలు మరియు విద్యార్థుల కోసం రూపొందించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఈ ప్రారంభోత్సవానికి విద్యార్థులు తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు, బోర్డు సభ్యులు, శిక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతంగా మార్చారు.

## హిరమండలం మండలం, కూర్మ గ్రామం లో హరే రామ హరే కృష్ణ ఆశ్రమానికి నిప్పంటించి గుర్తు తెలియని దుండగులు..







**పాతపట్నం జూన్ 12 ప్రజా జ్యోతి న్యూస్..** హిరమండలం మండలం కూర్మ గ్రామంలో ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ ఆశ్రమాన్ని గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. ఈ విషయాన్ని తెలుసుకుని విశ్వాహిందూ పరిషత్, భజరంగదల్ వారితో కలిసి పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరం అన్నారు, కావాలానే హిందూ దేవాలయాలపై అన్యమతస్తులు ఇలాంటి సంఘటనలు పదే పదే పునారవృతం చేస్తున్నారని,ఇలాంటి సంఘటనలు జరిపిన వారిపై వెంటనే గుర్తించి వారికీ కఠినంగా శిక్ష విధించాలని పోలీస్ వారిని కోరారు.హరే రామ హరే కృష్ణ ఈ ఆశ్రమం లో ఎంతో పవిత్రంగా మన సంప్రదాయాలను పాటిస్తుంటారు. ఎవరికి అపకారం అనేది చేయరు అలాంటి వారి మీద, దైవంగా బావించే ఆ ఆశ్రమం మీద దుండగులు రాత్రికి రాత్రి ఇలా కాల్చి బూడిద చెయ్యడం చాలా దారుణమైన పని అని అన్నారు. ఈ సంఘటనలో ఎంతటి వారు ఉన్న శిక్షించి తీరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో విశ్వాహిందూ పరిషత్ నాయకులు, భజరంగ్ దళ్ నాయకులు, హిరమండలం మండల అధ్యక్షులు రెళ్ల ఢిల్లీశ్వరరావు, బీజేపీ నాయకులు పనుకు సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు ఉన్నారు.

# నాగవంశం కులాన్ని బీసీ జాబితాలో చేర్చాలి

తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేయాలి

తెలంగాణ నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబ శివరావు ,ఉపాధ్యక్షులు లక్ష్మణ రావు



**హైదారాబాద్ , ప్రజా జ్యోతి న్యూస్:** అన్యాయంగా తొలగించిన బాగవంశం కులాన్ని బీసీ జాబితా లో తిరిగి చేర్చాలని తెలంగాణ నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబ శివరావు ,ఉపాధ్యక్షులు గరికి లక్ష్మణ రావు తెలిపారు. తొలగించిన బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల్లో ఒకటైన నాగవంశం కులాన్ని తిరిగి చేర్చెలా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లాలని ఆయనను కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీ కులాలు అన్ని రంగాల్లో నిరాదరణకు గురి అవుతూనే ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై కేంద్ర పాలకులకు , రాష్ట్ర పాలకులకు, అధికారులకు విన్నవించుకున్న వారెవ్వరూ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదని వాపోయారు. దశాబ్దాల తరబడి తెలంగాణ లో నివసిస్తున్న లక్షలాది మంది బీసీ లను జాబితా నుండి తొలగిస్తూ గత తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దీంతో బీసీ ల స్థితిగతులు ఒక్కసారిగా తారుమారు అయ్యాయని , తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా ప్రభుత్వ నిర్ణయం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవల్సి వస్తుందని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా హైదారాబాద్ నగరంలోని భవన నిర్మాణ రంగం లోనూ , పారిశ్రామిక రంగం లోనూ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితా నుండి తొలగించి తీవ్ర అన్యాయానికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్లకు పై బడి ఈ నగరంలోనే వివిధ ఉపాధి పనులు చేసుకుంటూ జీవిస్తున్న తాము ఓటు హక్కు కూడా పొంది ఉన్నామన్నారు. ప్రజాస్వామ్యం నిర్ణయంలో ఓటర్లు కీలక పాత్ర పోషిస్తారని తాము కూడా అందులో ఒక భాగమేనన్నారు. తొలగించబడ్డ 26 బీసీ కులాల్లో నాగవంశం కులం ఒకటని , బీసీ జాబితా నుండి మమ్మల్ని తొలగించడం తో మా పిల్లలు , మా ఊరి పేరు , కులం పేరు లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయాన్ని గురి చేసిందని వాపోయారు. తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షునికి తమ సమస్యల పట్ల వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్ళి బీసీ లకు న్యాయం జరిగేలా చూడాలని అతనికి విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగవంశ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షుడు



**జూన్ 12 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జనసేనాని పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో జనసైనికులు నడుస్తూ ఉంటారు అందు ఉదాహరణగా తిరుచానూరు ముళ్ళపూడి మార్గ మధ్యములో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒక వయసు పై పడిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తీవ్ర రక్తస్రావం మొదలైంది. ఈ సమాచారాన్ని అందుకున్న తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్ ఘటనా స్థలానికి చేరుకొని హుటాహుటిన ప్రమద చికిత్సను తీవ్ర రక్త స్రావాన్ని ఆపే ప్రయత్నంలో వెంకట్ రాయల్ చురుకుగా స్పందించి అందుబాటులో ఉన్న జనసేన కండువా కట్టి....హాస్పిటల్ కి తరలించడం తో ఆ వ్యక్తి తీవ్ర రక్త స్రావం నుండి బయటపడ్డారు. జనసైనికులు వెంటనే స్పందించడంతో స్థానికులు వర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తిన సిపిఐ జాతీయ కార్యదర్శి

కె.నారాయణ





**పాతపట్నం, జూన్ 12 ప్రజా జ్యోతి న్యూస్:** బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు కార్పొరేటర్ కు పెద్దపేట వేసి సామాన్య మధ్య తరగతి కుటుంబాలు బ్రతుకు లేకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం మండల కేంద్రంలో సిపిఐ 25 మహాసభలో జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. మూడు రోజులపాటు సభలు నిర్వచేస్తున్నారు. ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. దేశ సంపదను కార్పొరేటర్లకు అప్పజెప్పడమే పనిగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. కులాలు మతాలు మధ్య చిచ్చుపెట్టి ఓట్ల కోసం ప్రధాని మోడీ ఎన్నో సంట్లు చేస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని పోనీ చేస్తూ రాజ్యాంగం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని సాగనంపకపోతే దేశ భవిష్యత్తు ప్రమాదం అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఉపాధి పొందిన నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం తీసివేయడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని పోలీసు వ్యవస్థను ప్రభుత్వం చేతిలో పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలను వేగాతం కలిగిస్తూ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యన్నా రాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర సుందర్ లాల్, సనపల నరసింహులు ,ఎస్ .నారాయణ స్వామి, ఎం.యుగంధర్, కె.శ్రీనివాసరావు ఆరేళ్లమ్మ,చిక్కాల గోవిందరావు ,సమితి సభ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

డాక్టర్ జె. వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్




**బద్వేల్ జూన్ 12 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం నాడు తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోట వీధి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలనందు యోగా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జె. వినయ్ కుమార్ గారు పాల్గొని ప్రతిరోజు కనీసము ఒక గంట అయినా వాకింగ్ సూర్య నమస్కారాలు సైక్లింగ్ మొదలు యోగా కార్యక్రమం నిర్వహించి అసంక్రమణ వ్యాధులైన బ్లడ్ ప్రెజర్,షుగర్ వ్యాధి గుండెకి సంబంధించిన వ్యాధులు కిడ్నీకి సంబంధించిన వ్యాధులను నివారించడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు, కావున రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వము జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొని ప్రతి ఒక్కరము ఆరోగ్య వంతులుగా కాలనీ పేర్కొన్నారు. అనంతరము విద్యార్థినులు తో యోగా కార్యక్రమంలో భాగంగా సైక్లింగ్, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయురాలు మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ బి.వెంగయ్య, ఏఎన్ఎం చెన్నమ్మ, ఆశా కార్యకర్తలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగాఅంగన్ వాడిభవననిర్మాణం కొంతమేర నిధులు స్వాహా



**అనంతగిరి. జూన్.12 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్. శంకర్.** పాఠశాల భవనాలు. అంగనవాడి భవనాలు నిర్మాణాల కోసం అప్పటి వైయస్సార్ ప్రభుత్వం. అనంతగిరి మండలానికి లక్షలాది రూపాయల నిధులు కేటాయించి మంజూరైన నిధులతో భవన నిర్మాణాలు చేపట్టాలని. అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి ప్రజలకు తెలిసిందే. మండలంలో చిన్నారుల కోసం గ్రామాలలోభవన నిర్మాణాలు చేపట్టి అందుబాటులోకి తేవలసిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మంజూరైన అంగనవాడి భవన నిర్మాణాలు మూలన పడ్డాయి. ఎగువ శోభ పంచాయతీ కొత్తవలస గ్రామానికి అంగనవాడి భవన నిర్మాణం కోసం ఆరు లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేయగా కొంత నిధులతో నిర్మాణపు పనులు ప్రారంభించి భవనం (పై కప్పు.)స్లాబ్ వేసి అక్కడితో నిర్మాణపు పని నిలిపివేశారు. దీంతో అంగన్వాడి కేంద్ర భవనం అసంపూర్తిగామిగిలి దర్శనమిస్తుంది. అసంపూర్తి భవన నిర్మాణం పై ప్రజా జ్యోతి విచారణ చేపట్టగా సంబంధిత శాఖ అధికారులు .కాంట్రాక్టర్ కుమ్మక్కై నిధులు స్వాహాసారని స్థానికుల నుండి ఆరోపణలు వెలువడాయి.

## బాపట్లలో ప్లాస్టిక్‌పై దాడి

-2 టన్నులు ధ్వంసం



**బాపట్ల జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న రెండు టన్నుల ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. కమిషనర్ జి. రఘునాథరెడ్డి నేతృత్వంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కరుణ, నజీర్‌లు ఈ దాడులు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు హానికరమైన ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు మున్సిపాలిటీ చట్టపరమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్లాస్టిక్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.అదే సందర్భంలో పట్టణంలోని మార్కెట్లో కాలనీల్లో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని కమిషనర్ చెప్పారు. పునర్వినియోగయోగ్యమైన వస్తువులను వినియోగంలోకి తేనున్నట్లు ప్రజలకు సూచించారు. విద్యార్థులు, వ్యాపారులు, సామాన్య ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన చేశారు. మున్ముందు మరింత కఠినంగా నిబంధనలు అమలు చేస్తామని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వేడంగిలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం ప్రారంభించిన కూటమి నాయకులు.



**పాలకొల్లు. జూన్ 12.ప్రజా జ్యోతి రిపోర్టర్ ( కొట్టి రామం. )**డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని వేడంగి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గురువారం స్థానిక టిడిపి జనసేన బీజేపీ నాయకులు ప్రారంభించారు. ప్రారంభం రోజున సన్న బియ్యంతో తయారుచేసిన వెజిటెబుల్ బిర్యానీ, బంగాళదుంప కుర్మా ఉడకపెట్టబడిన కోడి గుడ్లను విద్యార్థులకు సర్పంచ్ సి హెచ్ పద్మ పార్వతి శారద కూటమి నాయకులు వడ్డించారు. టీడీపీ నాయకులు బాలం పురుషోత్తం కొట్టి రామం యర్రం శెట్టి చంద్రశేఖర్ బొలిశెట్టి మంగయ్య నాయుడు కొండేటి ప్రసాద్ జక్కంశెట్టి వీర బ్రహ్మం గుబ్బల యశోద చెల్లబోయిన కనకదుర్గ జనసేన నాయకులు కొర్రకూటి హరి బొలిశెట్టి రమేష్ పోడూరి అనిల్ ఎస్ యమ్ సి చైర్మన్ కొండేటి సత్య దుర్గ శ్రీజ ప్రధానోపాధ్యాయులు జి రామచంద్రమూర్తి పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మట్టపర్రులో చిన్నారుల చేత అక్షరాభ్యాసం చెయ్యించిన సర్పంచ్

అంగన్వాడీ పిలుస్తుంది రా. దొమ్మేటి శ్రీను.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ ( కొట్టి రామం)** జూన్ 12. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని మూడేళ్లు దాటిన చిన్నారులను తల్లులు అంగన్వాడి కేంద్రాల్లో చేర్చి అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మట్టపర్రు గ్రామ సర్పంచ్ దొమ్మేటి శ్రీను అన్నారు. పోడూరు మండలం మట్టపర్రు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మెయిన్ అంగన్వాడి కేంద్రంలో జరిగిన అంగన్వాడీ పిలుస్తుంది రా కార్యక్రమంలో కొత్తగా చేరిన చిన్నారులకు సర్పంచ్ అక్షరాభ్యాసం చెయ్యించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపడం వలన అంగన్వాడి కేంద్రంలో అక్షరాలు దిద్దడం అక్షరాలను గుర్తించడం బొమ్మలను గుర్తించడం వంటి వాటితో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చేరిన పిల్లలను రోజూ తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని తల్లులకు ఆయన సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంరక్షణ పట్ల వారికి పోషకాహారం అందించడం పట్ల బాధ్యతతో చూడాలన్నారు. కేతా హరికృష్ణ,యల్లమెల్లి టీడీపీ నాయకులు యల్లమిల్లి వెంకట్రావు, గుబ్బల వెంకటేష్, సలాది కుమార్ అంగన్వాడీ సిబ్బంది హెల్త్ సిబ్బంది చిన్నారుల తల్లితండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

సిఐటియు



**పోడూరు /పెనుగొండ జూన్12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల వేతన బకాయిలు, 18 నెలల పిఎఫ్ మరియు ఈఎస్ఐ సంక్షేమ బకాయిలు తక్షణం చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో ఆఫీసు, సిహెచ్సి ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత మరియు స్వచ్ఛత కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న కార్మికులకు వేతనములు సక్రమంగా చెల్లించకుండా కాంట్రాక్టర్ బకాయి పెట్టడం అమానుషమన్నారు. ఆరోగ్య కేంద్రం సక్రమంగా నడవాలంటే తక్షణం కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వలన వారు తీవ్ర ఆర్థిక మరియు మానసిక ఒత్తిడి లో ఉన్నారని, ఈ పరిస్థితుల్లో వారి కుటుంబాలు పోషించుటం కష్టంగా ఉందన్నారు. ఆసుపత్రిలో పనిని కొనసాగించడం దుర్లభంగా మారిందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే కార్మికులు పనులు నిలుపుదల చేస్తారని హెచ్చరించారు. సమాజ ఆరోగ్యం మరియు భద్రత లలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు, పి ఎఫ్,ఇఎస్.ఐ సంక్షేమం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సి హెచ్ సి ఆస్పత్రి సూపరింటెండెంట్ జె. విజయలక్ష్మి కి, తాసిల్దార్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ టి.రమ కు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు, ఎస్ కే బాదుషా కార్మికుల పాల్గొన్నారు.

# బాపట్ల అభివృద్ధి సంక్షేమంలో కొత్త దిశ

**కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కీలక పాత్ర...**






**బాపట్ల జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న వేళ బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ నేతృత్వంలో పలు కీలక కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయి కూటమి ప్రభుత్వం పాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా బాపట్ల సూర్యలంక రోడ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలవైపు ఓ దృష్టి: ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు: 30,498 మందికి నెలకు రూ.13.28 కోట్లు. దీపం 2.0: 47,739 మందికి 12.48 కోట్లు వార్షికంగా సీఎంఆర్ఎఫ్: 254 మందికి 2.45 కోట్ల వైద్య సహాయం. వేట నిషేధ భృతి: 1,441 మత్స్యకార కుటుంబాలకు 2.88 కోట్లు. బీసీ కార్పొరేషన్: 579 మహిళలకు శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీ. వ్యవసాయ రంగం: పీఎం కిసాన్: 15,870 మందికి 3.17 కోట్లు. పంట నష్ట భర్తీ: 12,880 మందికి 4.35 కోట్లు ధాన్యం సేకరణ: 15,993 మెట్రిక్ టన్నులు. మౌలిక సదుపాయాలు: 87 కి.మీ. రోడ్ల మరమ్మతులకు 5 కోట్లు. పలు బ్రిడ్జులు, డ్రైన్లు నిర్మాణానికి రూ.30 కోట్లకుపైగా ప్రతిపాదనలు. బాపట్ల మున్సిపాలిటీలో మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్, పార్కుల అభివృద్ధి, డ్రైనేజీ పనులు. ఆరోగ్యం పర్యాటకం దేవాలయ అభివృద్ధి: ప్రభుత్వ ఆస్పత్రిని 300 పడకల స్థాయికి విస్తరించేందుకు చర్యలు సూర్యలంక బీచ్ అభివృద్ధికి 97.52 కోట్లు. క్షీరభవానారాయణస్వామి రథ నిర్మాణానికి 1.5 కోట్లు, ఇతర ఆలయ అభివృద్ధికి 6 కోట్లు.బాపట్ల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా విశేషంగా కృషి చేస్తున్నా సంక్షేమం పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యాలు అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల జనసేన సమన్వయకర్త శివన్నారాయణ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ శ్రీనివాసరెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గొల్లపల శ్రీను ఆంధ్రయ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఒంటరిగా ఉన్న అన్నదమ్ములు అనుమానాస్పదం మృతి బాపట్లలో విషాదం

**వివరాలు సేకరిస్తున్న పట్టణ పోలీసులు...**



**బాపట్ల, జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలో అన్నదమ్ములైన వృద్ధులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన కలకలం రేపింది. పట్టణంలోని శిఖరంవారి వీధిలో నివసిస్తున్న బొడ్డుపల్లి బాలసుబ్రమణ్య శాస్త్రి (65), సుబ్బయ్య శాస్త్రి (62) మృతదేహాలను బుధవారం ఉదయం పోలీసులు గుర్తించారు.చెప్పనలవి కానీ దుర్వాసన రావడంతో పక్కింటి వారు పోలీసులకు సమాచారం అందించగా, సీఐ రాంబాబు, ఎస్ఐ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని ఇంటిలో మృతదేహాలను గుర్తించారు. ప్రాథమికంగా వీరి మరణం నాలుగు రోజుల క్రితమే సంభవించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.మృతుల్లో ఒకరు గతంలో ఏజీ కాలేజ్ రోడ్డులో డెంటల్ డాక్టర్ గా పనిచేసిన వారు కాగా, మరొకరు పౌరోహిత్యం చేసేవారని తెలుస్తోంది. బంధువులు లేకుండా తలదన్నుకునే నాధుడు లేని పరిస్థితిలో, ఆకలితో మృతిచెందిన వీరిని స్థానికులు గుర్తించారు.మృతికి గల అసలు కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నదని, పోస్ట్‌మార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

## ఏబీవీపీ అనంతపురం జిల్లా కన్వీనర్ గా శివరాజ్ ఎంపిక



**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** ఈనెల 8 నుంచి 11 తేదీల్లో అనంతపురంలో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రాంత అభ్యాస వర్గ లో అనంతపురం జిల్లా కన్వీనర్ గా శివరాజ్ ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ విద్యార్థుల్లోను జాతీయ భావాన్ని పెంపొందిస్తూ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుంది. అలాగే సేవా కార్యక్రమాలు కూడా ముందుండి విద్యార్థి పరిషత్ కార్యకర్తలుపని చేస్తున్నారు. నాపైన నమ్మకం పెట్టి అనంతపురం జిల్లా కన్వీనర్ గా బాధ్యత ఇచ్చినటువంటి రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు అని తెలియజేయడం జరిగింది.

## నాగవంశం కులాన్ని బీసీ జాబితాలో చేర్చాలి

**తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేయాలి**

**తెలంగాణ నాగవంశ సంక్షేమ సంఘం**

**అధ్యక్షులు సాంబ శివరావు ,ఉపాధ్యక్షులు లక్ష్మణ రావు**



**హైదారాబాద్ , ప్రజాజ్యోతి న్యూస్:** అన్యాయంగా తొలగించిన బాగవంశం కులాన్ని బీసీ జాబితా లో తిరిగి చేర్చాలని తెలంగాణ నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబ శివరావు ,ఉపాధ్యక్షులు గరికి లక్ష్మణ రావు తెలిపారు. తొలగించిన బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాన్ని తిరిగి చేర్చాలని కోరితో తెలంగాణ బీసీ కమేశన్ ముందు హాజరై తమ సమస్యల పట్ల అఫడవిట్ తో సహా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ లో నివసిస్తున్న ప్రతీ నాగవంశ సభ్యుని పేరు చిరునామా పూర్తి వివరాలు సమర్పిస్తే దాన్ని వారు సుప్రీంకోర్టుకు సమర్పుస్తారని బీసీ కమిషన్ ఆదేశించారు. ఇందుకొరకు ఒక నమోదు పత్రం తయారు చేశారు. బీసీ రిజర్వేషన్ కావాలనుకునే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీ కులాలు అన్ని రంగాల్లో నిరాదరణకు గురి అవుతూనే ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై కేంద్ర పాలకులకు , రాష్ట్ర పాలకులకు, అధికారులకు విన్నవించుకున్న వారెవ్వరూ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదని వాపోయారు. దశాబ్దాల తరబడి తెలంగాణ లో నివసిస్తున్న లక్షలాది మంది బీసీ లను జాబితా నుండి తొలగిస్తూ గత తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దీంతో బీసీ ల స్థితిగతులు ఒక్కసారిగా తారుమారు అయ్యాయని , తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా ప్రభుత్వ నిర్ణయం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవల్సి వస్తుందని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా హైదారాబాద్ నగరంలోని భవన నిర్మాణ రంగం లోనూ , పారిశ్రామిక రంగం లోనూ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితా నుండి తొలగించి తీవ్ర అన్యాయానికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్లకు పై బడి ఈ నగరంలోనే వివిధ ఉపాధి పనులు చేసుకుంటూ జీవిస్తున్న తాము ఓటు హక్కు కూడా పొంది ఉన్నామన్నారు. ప్రజాస్వామ్యం నిర్ణయంలో ఓటర్లు కీలక పాత్ర పోషిస్తారని తాము కూడా అందులో ఒక భాగమేనన్నారు. తొలగించబడ్డ 26 బీసీ కులాల్లో నాగవంశం కులం ఒకటని , బీసీ జాబితా నుండి మమ్మల్ని తొలగించడం తో మా పిల్లలు , మా ఊరి పేరు , కులం పేరు లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయాన్ని గురి చేసిందని వాపోయారు. తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగవంశ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## పాత్రికేయ పిల్లలకు విద్యలో ఉచితంగా ఫీజు

**మినహాయింపు పై మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కి వినతి పత్రం ఇచ్చిన గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే మరియు పాత్రికేయుల సంక్షేమ సంఘం**



**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఏపీయూడబ్ల్యూజే మరియు గుంతకల్లు పాత్రికేయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందించాలని గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ రావు,సుబ్బరాయుడు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నియోజవర్గం అధ్యక్షులు మరియు పాత్రికేయుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రజ్యోతి జి.మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గుంతకల్లు ఏపీయూ డబ్ల్యూజే మరియు పాత్రికేయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజుల మినహాయింపు 50 శాతం జిల్లా కలెక్టర్ ఇవ్వాలని ఆదేశాలను జారీ చేశారు. అయితే గుంతకల్లు మండలం లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న పిల్లలకు 100 శాతం ఫీజు మినహాయించి పాఠశాలల యాజమాన్యాలు విలేకరులకు సహకరించి ఉచిత విద్య కోసం స్వచ్ఛందం గా విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షులు శ్రీనివాసులు ,ప్రింట్ మీడియా మండల ప్రధాన కార్యదర్శి (ఆంధ్రపత్రిక) బి.వెంకట రాముడు ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, కోశాధికారి (ఆంధ్రజ్యోతి)రమేష్ రావు, ఉపాధ్యక్షులు (సూర్య) శశిధర్ ఆచారి,సీనియర్ పాత్రికేయు లు (ఆంధ్రప్రభ) హరిగోపాల రావు,పాత్రికేయులు (ప్రజాతేజం )ఆనంద్ రాజు, (స్వతంత్ర )బోనాల ప్రకాష్, జూతీ కురబ హరి,( అక్షర టైమ్స్ గుమ్మనూరు హరి, (అక్షర భూమి)సుబ్బయ్య, (ఆంధ్ర పత్రిక) రఘునాథ్ రెడ్డి, (ప్రజాటీవీ) రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన...... జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి

**కోరుకొండ మల్లేశ్వరరావు**



**బూర్జ( ప్రజాజ్యోతి)** అహ్మదాబాద్‌లో ఈరోజు చోటు చేసుకున్న విమాన ప్రమాదం గురించి తెలిసి, తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.లండన్‌కు బయలుదేరిన విమానం 242 మంది ప్రయాణికులతో టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కూలిపోవడం దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. వైద్య కళాశాల వసతి గృహాలపై విమానం కూలడంతో అనేక అమూల్య ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసి తీవ్ర మనస్థాపానికి గురైనట్లు ఆయన చెప్పారు. ఈ విషాద సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం కల్పించాలని కోరుతున్నానని తెలియజేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, విమాన ప్రయాణ భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ విషాద సమయంలో మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలనీ మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నాను.

# విధ్వంసం నుండి వికాసం వైపు కూటమి సుపరిపాలన



ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.

**పోడూరు /పెనుగొండ, జూన్ 12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనకు ఏడాది పూర్తయిందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం ఉదయం పెనుగొండ మండలం వడలి నుండి రామన్నపాలెం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సుపరిపాలన తో కూడిన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఏడాది కాలంలో వయోవృద్ధులకు, దివ్యాంగులకు, బెడ్ రీడింగ్ రోగులకు పింఛన్లు పెంచి పంపిణీ చేశామని గుర్తు చేశారు. అన్నా క్యాంటీన్ ల ద్వారా పేదలకు పట్టేడు అన్నం పెట్టామని చెప్పారు. దీపం టు తల్లికి వందనం మత్స్యకారులకు సంక్షేమ పథకాలు, మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగ భర్తీ ఇరిగేషన్ పనులు వేగవంతం చేశామన్నారు విధ్వంసం నుండి వికాసం వైపు కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తుందని చెప్పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సూపర్ ఫైన్ బియ్యాన్ని సరఫరా చేసి పిల్లలకు అన్నం పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు ప్రభుత్వం పాఠశాల ప్రారంభం రోజునే తల్లికి వందనం పేరట రాష్ట్రవ్యాప్తంగా 42 ,69,459 తల్లుల ఖాతాలో67,27,164 విద్యార్థులకు ఒక్కొక్కరికి 15000 రూపాయల చొప్పున తల్లికి వందనం సొమ్ము తెలిపారు. విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు పంపిణీ ప్రారంభించామని అన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గోదావరి నీటిని శుద్ధి చేసే పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. ఇళ్ల పట్టాల విషయంలో అవినీతి రంగా రాజు, స్థానిక సర్పంచ్ 1,50,000 నుండి 50వేల వరకు ఇళ్ల పట్టాలకు డబ్బులు వసూలు చేశారని చెప్పారు. అభివృద్ధి నిరోధక శక్తులను ఉపేక్షించేది లేదని వారికి తగిన గుణపాఠం చెప్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, సీనియర్ నాయకులు బడేటి బ్రహ్మాజీ, ఎంపీటీసీ ముకమట్ల కృష్ణ కాంత్, పెనుగొండ మండల అధ్యక్షులు గుత్తుల లోకేశ్వరరావు, కొండవీటి శ్రీనివాసరావు, దొడ్డిపట్ల నాగూర్ , పెరబత్తుల వెంకటేశ్వరరావు, ఎర్రంశెట్టి నాగమల్లేశ్వరరావు, పెనుమక రమేష్,ముత్యాల జానకి రామయ్య, పెనుగొండ తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో మరియు గ్రామ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ఘటన పై కోట గోవింద రావు దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి**

**వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పై శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుండి లండన్ బయలు దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కాసేపటికి కూలిపోయింది. దీంట్లో ప్రయాణించిన ప్రయాణికులు మంటల్లో చిక్కుకుపోయి మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబాలకు గోవింద రావు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. క్షత గాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 242 మంది ప్రయాణికులు లండన్ వెళ్తున్న విమానం ఒక్కసారిగా కుప్పకూలడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులు , స్థానికులు ,మెడికల్ వారు మరణించడం దురదృష్టకరం అన్నారు. ఇటువంటి విపత్కర ఘటన నుండి త్వరగా కోలుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వివిధ సెంటర్లో అంగన్వాడీ పిలుస్తుంది











**( ప్రజా జ్యోతి రిపోర్టర్ 12-6-2025** ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్ట్ వివిధ అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడి బడికి చిన్నపిల్లల కార్యక్రమం చేస్తున్నాం నేటి చిన్నపిల్లలే రేపటి పౌరులు వారిని వారిని మంచి మార్గంలో విద్యా అభ్యాసంలో నడిపించాలని గురించి గురించి తెలుసుకొని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అందవలసిన పోషకాహారాలు పుష్కలంగా ఉన్నాయని చిన్నపిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలి రాబోయే కాలంలో పిల్లలకు రోగ నిరోధక శక్తి ఎక్కువ ఉండే పోషకాహారాలు ప్రభుత్వం అందజేస్తుంది చిన్నపిల్లల్ని అంగన్వాడి బడికి పంపించమని తెలియపరచు ఈ కార్యక్రమం వెల్దుర్తి మండలం మేజర్ పంచాయతీలు 2.5. అంగన్వాడి సెంటర్లలో చెరుకులపాడు 1.2 అంగన్వాడి కేంద్ర కొసనపల్లి అంగన్వాడి కేంద్రంలో క్రిష్ణగిరి మండలం ఆలంకొండ 1.2.వ సెంటర్లలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు అంగన్వాడీ టీచర్స్ ఈదమ్మ షమీనా సుమలత కిషోర్ బాయ్ హెల్పర్స్ బజార్ అమ్మ ఫాతిమా బి చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రైల్వే స్టేషన్లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం 6 లో గల వెయిటింగ్ హాల్ ముందర ఉదయం 8 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి సహజ మరణం చెందాడని ఇతని వయసు సుమారు 55 నుండి 60 సంవత్సరాలు ఉండవచ్చునని ఇతని వద్ద నుంచి పేరు, అడ్రస్ ఏ ఆధారాలు లభించలేదని ఈ ఫోటోలో ఉన్న వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే ఈ క్రింది ఉన్న నంబర్లకు సంప్రదించాలని గుంతకల్లు రైల్వే పోలీస్ ఎస్ఐ మహేంద్ర తెలిపారు . సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ రైల్వే ఎస్సై మహేంద్ర ఎవశ్రీశ్రీ అశీ 9866144616

## ఆపరేషన్ సింధూర్ గొప్పతనాన్ని వివరించిన తాండ్ర సాంబశివరావు

**బాపట్లలో మేధావుల సదస్సు మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన మాజీ సైనికులు**



**బాపట్ల జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో జరిగిన మేధావుల సదస్సులో ఆపరేషన్ సింధూర్ విశిష్టతను రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వివరించారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత మహిళా సైనికాధికారులు నిర్వహించిన దాడిని ఆయన ప్రస్తావిస్తూ, ప్రధాని మోదీ నాయకత్వాన్ని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దు, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా దేశ రక్షణ సామర్థ్యం పెరిగిందన్నారు. కరోనా సమయంలో తీసుకున్న ఆరోగ్య, సంక్షేమ చర్యలు, ఉచిత గ్యాస్ పథకాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను కూడా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్, మాజీ సైనికులు పుట్టా ఆది శేషా రెడ్డి, సుంకర శేషగిరి రావు, తోట దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు. మేధావులు, మహిళా నాయకులు, బిజెపి కార్యకర్తల సమక్షంలో జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## అంగన్వాడీ పిలుస్తుంది అక్షర అబ్యాసం




**(ప్రజా జ్యోతి రిపోర్ట్ )** 12-6-2025 వెల్దుర్తి మండలం రత్నపల్లి గ్రామం పరిధిలో అంగన్వాడి 1అండ్ 2 సెంటర్లలో అంగన్వాడీ పిలుస్తుందని కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ మేడం.బి. సరస్వతి ఆధ్వర్యంలో జరిగింది ఫ్రీ స్కూల్ పిల్లలు 100%. కేంద్రాలకు హాజరు కావాలి కొత్తగా ఈరోజు అంగన్వాడి కేంద్రాల దగ్గరకు మూడు సంవత్సరాల పిల్లలను నమోదు చేసుకోవాలి అన్ని అంగన్వాడి కేంద్రాలలో మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపాలి ఫ్రీ స్కూల్ పిల్లల తల్లులకు చెప్పుతూ 3 సంవత్సరాల పిల్లలు 4 సంవత్సరాల పిల్లలు అంగన్వాడి కేంద్రం సెంటర్లోని అన్ని ఆటపాటల ద్వారా పిల్లలకు అన్ని విషయాలు మరియు పిల్లలకు అభివృద్ధి కేంద్రంలో జరుగుతుంది పిల్లలకు ఆరోగ్య విషయాల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని 5 సంవత్సరాల తర్వాత ఎలిమెంటరీ స్కూల్ కి పంపడం జరుగుతుంది ప్రైవేట్ బడుల కన్నా అంగన్వాడీలో అన్ని అభివృద్ధిలు చక్కగా నేర్పుతారు ఈరోజు 12-6=2025 కొత్తగా నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్స్ డ్.సుజాత సి రామేశ్వరమ్మ ఆయలు లక్ష్మీదేవి పద్మావతి ప్రీస్కూల్ తల్లులు పాల్గొన్నారు

## విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.**



**పో దూరు, జూన్ 12,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే వెంకట్ ).** సమాజంలో గౌరవం స్థాయి పెరగాలంటేఅది విద్యతోనే సాధ్యమని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం మధ్యాహ్నం పోడూరు మండలం తూర్పు పాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ హై స్కూల్ గా మార్పు చేయడంతో హై స్కూల్ ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పేదరికం విద్యకు అడ్డు కాకూడదని ఉద్దేశంతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైతం తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి 15000 చొప్పున పిల్లలు ఉంటే అంత మందికి అమలు జరుపుతున్నారని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యాన్ని కూ టమి ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్డీఏ ప్రభుత్వానికి ఏడాది.. సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



**అన్నవరం జూన్ 12 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, శంఖవరం మండలం అన్నవరంలో సత్యనారాయణ స్వామి పాదాల వద్ద ముగిసింది. ఒమ్మంగి, చింతలూరు, గజ్జనపూడి, కొంతంగి, నెల్లిపూడి తదితర గ్రామాల మీదుగా సాగిన ర్యాలీలో, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లి, హారతులు ఇచ్చి, జేజేలు పలికారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంతో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే రూ.40 కోట్లు విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, ఇంకా రూ.10 కోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, అంగన్వాడి కేంద్రాలు, వసతి గృహాలు తదితర ప్రాజెక్టులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు ,ప్రజా జ్యోతిన్యూస్ :** లైన్ కు అడ్డు గా ఉన్న చెట్లు కొమ్మలు తొలగిచుటకు ఇతర మరమత్తులు చేయుటకు పొందూరు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి.యోగేశ్వరరావు పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు సబ్ పరిధిలో గల టౌన్ ఫీడర్ సంబంధించి పొందూరు, జోగన్నపేట తదితర గ్రామాలకు లోలుగు సబ్ స్టేషన్ పరిది లో గల లోలుగు ,హెడ్క్వార్టర్స్ సంబంధించి ఇండస్ట్రియల్స్ కు విద్యుత్ ఉదయం 9 నుండి 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని అన్నారు. కావునా ఆయా ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్లా పంపిణీ



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ )12-6-2025** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం జిల్లా పరిషత్ బాలిక ఉన్నంత పాఠశాల డొక్కా సీతమ్మ సన్న బియ్యం మధ్యాహ్న భోజనం పథకాన్ని సందర్శించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్లను విద్యార్థులకు అందించడం జరిగింది ఎన్.ఎం.ఎం.ఎస్ ముగ్గురు విద్యార్థులు మా బున్నిసా దేవిక భాను శ్రీ స్కాలర్షిప్ కి సెలెక్ట్ అయినారు వారికి మా అభినందనలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ గారు స్కూల్ హెచ్ఎం పద్మావతి గారు విద్యా కమిటీ చైర్మన్ దాదిపోగు రాజేష్ జ్యోతిరావు పూలే ఎస్ఎంసి చైర్మన్ నాగ సురేంద్ర సిద్ధన గట్టు వెంకటేశ్వర్లు నాయకంటి హరి ఎం సౌల్ రాజ్ చైతన్య హమీద్ దేని సుధాకర్ నాయుడు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## ఫిట్నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తాం



**సిద్దిపేట :** పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్నామని మోటారు వెహికల్స్ ఇన్స్పెక్టర్ నారాయణ తెలిపారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్కూల్స్ బస్సులను తనిఖీ చేసి వాహనాల యొక్క పూర్తి డాక్యుమెంట్లు పరిశీలించడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే శాఖ పరంగా చర్యలు తప్పవన్నారు. పరిమితికి మించి వాహనాల్లో విద్యార్థులను తరలించకూడదన్నారు. నిరంతరం స్కూల్ బస్సుల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బస్సుల కండీషన్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు సైతం రోడ్డు నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్ట వచ్చాన్నారు. ఒక్క రోజుతోనే కాకుండా నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతాయన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి




**జగిత్యాల :** ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే,రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పిల్లలు మన భవిష్యత్తు. వారికి ఇప్పుడు సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో "పోలీస్ పాఠశాల యువ పౌరుల కోసం రోడ్డు భద్రత" కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారుల్లో రోడ్డు నియమాల పట్ల చైతన్యం పెంపొందించడం, విద్యార్థులపై జరిగే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించడం,విద్యార్థులను వారి ఇంట్లో, సమాజంలో "ట్రాఫిక్ భద్రత వారియర్స్ గా " మారేందుకు ప్రోత్సహించడం,పోలీసు, విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఏర్పరచడం ఈ కార్యక్రమ0 యొక్క ప్రధాన లక్ష్యం ఆన్నారు. ఈ కార్యక్రమ0 ద్వారా నేటి ను0డి ప్రతి వారం జిల్లాలోని ఒక్కో పాఠశాలకి పోలీసులు వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక యాక్సిడెంట్ సంభవిస్తుందని ఈ యొక్క ప్రమాదాల ద్వారా చాలా మంది చనిపోవడం జరుగుతుందని ఈ యొక్క ప్రమాదమాలన నివారించడానికి విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఐటికోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం కాదు... వంచనే:

**ముదునూరి మురళీకృష్ణం రాజు**



**కాకినాడ జూన్ 12 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** తల్లికి వందనం పేరుతో తల్లులను మభ్యపెడుతున్నారు... ఇది వందనం కాదు వంచన అని వైఎస్సార్సీపీ నేత ముదునూరి మురళీకృష్ణం రాజు మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రకటించిన పథకం పేరుతో దాదాపు 29 లక్షల మంది పిల్లలకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. మొత్తం 87 లక్షల మంది విద్యార్థుల్లో కేవలం 58 లక్షల మందికే నిధులు సరిపోతాయని వెల్లడించారు. వాస్తవానికి ఈ పథకానికి ఏటా రూ.13,050 కోట్లు అవసరం కాగా, ఈ ఏడాది కేవలం రూ.8,745 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. వాస్తవ ఖర్చుతో పోలిస్తే ఇది మోసమేనని విమర్శించారు. వైఎస్సార్సీపీ హయాంలో అమలైన 'అమ్మ ఒడి'తో పోల్చితే, ప్రస్తుతం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం పూర్తిగా న్యాయవంతంగా లేదన్నారు. "మహిళలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటైంది" అని తీవ్ర విమర్శలు చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు

# స్లీప్ బ్యాంకింగ్ అంటే ఏంటి?

ఎప్పుడైనా ఒక రాత్రి నిద్ర సరిగా లేకపోవడంతో మరుసటి రోజు మొత్తం అలసటగా గడిపిన అనుభవం మీకు ఎప్పుడైనా ఉందా..? లేదా బిజీ షెడ్యూల్ ముందు ఒత్తిడితో నిద్ర పట్టక మనసులో ఆందోళనతో బాధపడ్డారా..? ఇలాంటి సందర్భాల్లో స్లీప్ బ్యాంకింగ్ అనే కొత్త నిద్ర వ్యూహం చాలా ఉపయోగపడుతుంది. ఇది తాజాగా ప్రాచుర్యం పొందుతున్న ఆరోగ్యకరమైన విధానం. ముందుగా సరిపడినంత నిద్రపోవడం ద్వారా తర్వాత వచ్చే నిద్రలేమి వల్ల కలిగే దుష్పరిణామాలను తగ్గించుకోవచ్చు. స్లీప్ బ్యాంకింగ్ ఏంటంటే.. ఇది ఒక విధమైన ముందస్తు జాగ్రత్త చర్య. మనం ముందుగా కొన్ని రోజులు ఎక్కువ నిద్ర తీసుకుని.. రాబోయే నిద్రలేమి పరిస్థితులను తేలికగా ఎదుర్కోవడమే స్లీప్ బ్యాంకింగ్. పరీక్షల సమయం, ప్రాజెక్ట్ డెడ్ లైన్లు, అంతర్జాతీయ ప్రయాణాలు వంటివి నిద్రకు విఘాతం కలిగించే అవకాశం ఉంటుంది. అలాంటి సమయాల్లో శరీరానికి, మనసుకు ముందుగానే విశ్రాంతి ఇవ్వడం ద్వారా ఆ ఒత్తిడిని సులభంగా ఎదుర్కోవచ్చు. ఈ విధానం శారీరకంగా, మానసికంగా చురుకుగా ఉండటానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఇది ముఖ్యంగా ఆందోళనలకు లోనయ్యే వారికి చాలా మేలు చేస్తుంది. ముందుగానే విశ్రాంతిగా ఉన్న శరీరం, మనస్సు ఒత్తిడిని తేలికగా తట్టుకోగలుగుతుంది. ఇది ఎలా పని చేస్తుంది.. స్లీప్ బ్యాంకింగ్ ను మీరు డబ్బు పొదుపులా భావించవచ్చు. అవసరానికి ముందే నిద్రగా ఒక జమా చేసుకుంటారు. ఆ నిద్ర మీ శరీరానికి నిల్వ శక్తిలా పని చేస్తుంది. ఇది ఊహాగానంగా కాదు.. శాస్త్రీయంగా నమ్మదగిన విధానమే. స్లీప్ బ్యాంకింగ్ ఎలా పాటించాలి.. ఈ పద్ధతిని పాటించాలంటే ముందుగానే సరైన ప్రణాళిక వేసుకోవాలి. ఉదాహరణకు ఒక బిజీ వారం రానుందని తెలిసినప్పటి నుంచే ముందస్తుగా సిద్ధం కావాలి. అందుకోసం వచ్చే 3 నుంచి 4 రోజులు ప్రతి రాత్రి సాధారణ నిద్రకు గంట పాటు అదనంగా నిద్రించండి. అంటే సాధారణంగా 7 గంటలు నిద్రపోతే ఆ రోజుల్లో 8 గంటలు నిద్రించేలా చూడండి. ఇలా చేస్తే రానున్న అలసటభరితమైన రోజుల్లో నిద్రలేమి వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. మీ శరీరానికి కావాల్సిన శక్తిని ముందుగానే అందించినట్లవుతుంది. నిద్ర ఎక్కువగా తీసుకుంటున్నప్పటికీ.. నాణ్యతగల నిద్రకే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి రోజు ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకోండి. నిద్రగది చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోవాలి. రాత్రి సమయంలో కాఫీ లేదా మసాలా భోజనాలను మానేయడం మంచిది. నిద్రకు ముందు పుస్తకాలు చదవడం లేదా ప్రశాంతంగా మాట్లాడటం లాంటి శరీరం, మనసు రిలాక్స్ అయ్యే అలవాట్లను పాటించండి. అలాగే చిన్న నిద్రలు 15 నుంచి 30 నిమిషాలు శరీరానికి తాత్కాలిక ఉల్లాసాన్ని ఇవ్వగలవు. అయితే ఇవి రాత్రి నిద్రకు ప్రత్యామ్నాయంగా తీసుకోవద్దు. ఎక్కువ అలసటగా ఉన్నపుడే ఈ న్యాప్ లను ఉపయోగించాలి. స్లీప్ బ్యాంకింగ్ అనేది సోమరితనం కాదు.. ఇది శరీరం మెదడు రెండింటికీ ముందుగానే సపోర్ట్ ఇచ్చే తెలివైన పద్ధతి. ఇది శాస్త్రీయంగా నమ్మదగిన పద్ధతిగా గుర్తింపు పొందుతోంది. మీరు ముందే నిద్రకు ప్రాధాన్యతనిస్తే.. రానున్న ఒత్తిడిని తేలికగా ఎదుర్కొనవచ్చు. ఈ అలవాటును రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటే.. నిద్ర సంబంధిత సమస్యలు తగ్గి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.



## ఈ తప్పులు చేస్తున్నారా? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా – ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం – తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు.

ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ..



రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం – మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు, మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి.

## మైగ్రేన్ నొప్పిని తగ్గించే సింపుల్ చిట్కాలు



అయితే, ఎక్కువ కెఫిన్ తలనొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. బెల్లం పాలు తాగడం ద్వారా కూడా నొప్పి తగ్గుతుంది. మైగ్రేన్ తీవ్రంగా ఉన్నపుడు వేడి పాలలో కొద్దిగా బెల్లం వేసి తాగితే మంచి ఫలితం ఉంటుంది. ప్రశాంత వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడం వల్ల నొప్పి తగ్గుతుంది. అదేవిధంగా, యోగా, ధ్యానం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మైగ్రేన్ తలనొప్పిని తగ్గించడానికి కొన్ని ఇంటి నివారణలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇలాంటి తలనొప్పి ఎక్కువగా డీహైడ్రేషన్ వల్లే వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల, తలనొప్పి వచ్చినప్పుడు పుష్కలంగా నీరు త్రాగటం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు. ఇందుకోసం తలకు కోల్డ్ కంప్రెస్ వేయడం వల్ల రక్త నాళాలు సంకోచించి నొప్పి తగ్గుతుంది. మెడ వెనుక భాగంలో వెచ్చని కంప్రెస్‌ను వర్తింపజేయడం వల్ల కండరాలు సడలించబడతాయి మరియు నొప్పి తగ్గుతుంది. తలనొప్పిని తగ్గించటంలో అల్లం బెస్ట్ రెమిడీగా పనిచేస్తుంది. అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది వికారం, నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం టీ లేదా అల్లం ముక్క నమలడం వల్ల ఉపశమనం లభిస్తుంది. లావెండర్ ఆయిల్ వాసన చూడటం లేదా తలకు మసాజ్ చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. నుదురు, మెడపై పుదీనా నూనెను మసాజ్ చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. మెగ్నీషియం లోపం వల్ల మైగ్రేన్లు వస్తాయి. కాబట్టి, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం మంచిది. మైగ్రేన్ సమస్య ఉన్నవారు చల్లటి ఆహారాలు, డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిని తీసుకోవడం వల్ల కూడా మైగ్రేన్ సమస్య తీవ్రమవుతుంది. కొద్ది మొత్తంలో కెఫిన్ మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, ఎక్కువ కెఫిన్ తలనొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. బెల్లం పాలు తాగడం ద్వారా కూడా నొప్పి తగ్గుతుంది. మైగ్రేన్ తీవ్రంగా ఉన్నపుడు వేడి పాలలో కొద్దిగా బెల్లం వేసి తాగితే మంచి ఫలితం ఉంటుంది. ప్రశాంత వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడం వల్ల నొప్పి తగ్గుతుంది. అదేవిధంగా, యోగా, ధ్యానం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.

## సర్వరోగాలకు దివ్యౌషధం ఈ ఆకు!



తమలపాకు.. దాదాపు అందరికీ తెలుసు.. ప్రతి పండుగ, పూజ, పెళ్లి వంటి అనేక శుభసందర్భాల్లో తమలపాకును తప్పక ఉపయోగిస్తుంటారు. అలాగే, చాలా మందికి పాన్ తినే అలవాటు ఉంటుంది. కానీ, తమలపాకు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా తక్కువ మందికి తెలిసి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుపచ్చ తమలపాకులో దాగివున్న ఆరోగ్య రహస్యాలు తెలిస్తే మీరు ఖచ్చితంగా షాక్ అవుతారని నిపుణులు చెబుతున్నారు.ఆయుర్వేద వైద్యంలో వందల ఏళ్లుగా తమలపాకును ఔషధంగా వాడుతున్నారు. తాజా తమలపాకులో ఖనిజాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా కలిగి ఉంటుంది. ముఖ్యంగా తమలపాకులో క్యాల్షియం, విటమిన్ జ, విటమిన్ దీ3, విటమిన్ దీ2, కెరోటిన్, క్లోరోఫిల్, టానిన్లు, యాంటీసెప్టిక్ గుణాలు వంటివి శరీరాన్ని రక్షణ కలిగించే ప్రధాన మూలకాలుగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ఔషధ నిలువలు కలిగిన ఈ తమలపాకును ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం జీర్ణవ్యవస్థ శక్తివంతంగా పనిచేస్తుంది. గ్యాస్, అజీర్తి, అంటా యాసిడిటీ సమస్యలు తగ్గుతాయి. శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి తమలపాకు చక్కటి ఔషధంగా పనిచేస్తుంది. తమలపాకుతో తయారుచేసిన కషాయం లేదంటే, తమలపాకు ఆకుల్ని తేనెతో కలిపి తీసుకుంటే దగ్గు, జలుబు త్వరగా తగ్గుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా పిల్లలకు జలుబు, దగ్గు సమయంలో వాడినట్టయితే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మంచి ఉపశమనం కలిగిస్తుంది. భోజనం చేసిన తరువాత తమలపాకును గుల్కంద్, సోంపుతో కలిపి తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. నోటి దుర్వాసన పోతుంది. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయి. నోటి పూత, చిగుళ్ల బ్లీడింగ్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. తమలపాకు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. తమలపాకులో ఉండే యాంటీసెప్టిక్ గుణాలు శరీరాన్ని వైరస్‌లు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు నుంచి రక్షిస్తాయి. తమలపాకును చిన్న చిన్న గాయాలు, పుండు వంటి చర్మ సమస్యల రుద్దినా కూడా అవి త్వరగా మానిపోతాయి. తమలపాకుతో మరిగిన నీటిని చర్మానికి రాసినా, లేదంటే, ఆ నీటితో మొఖం కడిగితే చర్మ రుగ్మతలు, చర్మ దురద, అలర్జీలు తగ్గుతాయి.


## ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్!



కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో బ్రోకలీ ఒకటి.. ఇది క్యాబేజీ కుటుంబానికి చెందినది.. ఇవి మార్కెట్‌లో రకరకాల రంగుల్లో ముఖ్యంగా గ్రీన్, పర్పుల్ కలర్లతో లభిస్తాయి. ఈ కలర్‌ఫుల్ బ్రోకలిలో ఎన్నో పోషకాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని మనం అనేక రకాలుగా తీసుకోవచ్చు. మంచి ఆరోగ్యం కోసం మన రోజు వారి ఆహారంలో అన్ని రకాల పండ్లు, కూరగాయలు, ఆకు కూరలను తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే, కూరగాయల విషయానికి వస్తే.. కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో బ్రోకలీ ఒకటి.. ఇది క్యాబేజీ కుటుంబానికి చెందినది.. ఇవి మార్కెట్‌లో రకరకాల రంగుల్లో ముఖ్యంగా గ్రీన్, పర్పుల్ కలర్లతో లభిస్తాయి. ఈ కలర్‌ఫుల్ బ్రోకలిలో ఎన్నో పోషకాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని మనం అనేక రకాలుగా తీసుకోవచ్చు. బ్రోకలి జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కడుపులో మంచి బ్యాక్టీరియా పెరగడానికి ఇది సహాయపడుతుంది. అంతేకాదు కొన్ని రకాల క్యాన్సర్ వ్యాధులకు ఇది వ్యతిరేకంగా పోరాడుతుంది. బ్రోకోలిలో విటమిన్ కే, క్యాల్షియం ఉంటుంది. ఇది ఎముకలను బలం పరుస్తుంది. అంతేకాదు వయస్సురీత్యా వచ్చే ఆస్టియోపోరోసిస్ నుంచి ఇది దూరంగా ఉంచుతుంది. బ్రకోలీలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి, బీటా కెరోటిన్ ఉంటాయి. ఇవన్నీ హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడతాయి. చర్మ ఆరోగ్యానికి బ్రోకలీ నుండి యాంటీ ఆక్సిడెంట్లు తోడ్పడతాయి. ఫ్రీ రాడికల్ డామేజ్ కాకుండా చర్మాన్ని నిత్య యవ్వనంగా ఉంచుతాయి. బ్రోకోలి నొప్పుల సమస్యను కూడా తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులకు కూడా దూరంగా ఉంచుతుంది. బ్రోకోలి రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కాలేయం కూడా క్లీన్ అయిపోతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది.

# బిజినెస్

## జీఆర్‌టీ నుంచి గోల్డెన్ ఎలెవెన్ ఫ్లెక్సీ ప్లాన్




ఆభరణాల రిటైలింగ్ దిగ్గజం జీఆర్‌టీ జువెలర్స్ తమ కస్టమర్ల కోసం గోల్డెన్ ఎలెవెన్ ఫ్లెక్సీ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది 11 నెలల పాటు బంగారంపై పెట్టుబడి పెట్టే ఆకర్షణీయమైన ప్లాన్. కనీస పెట్టుబడి రూ.1000. ఆ పైన ఎంత మొత్తంలో అయినా ఇన్వెస్ట్ చేయవచ్చు. వారు 11 నెలల అనంతరం తమకు ఇష్టమైన ఆభరణాలు కొనుగోలు చేయవచ్చునని జీఆర్‌టీ జువెలర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో రెండు ఆప్షన్లుంటాయి. ఒకటి బరువు ఆధారిత ప్లాన్ కాగా రెండోది విలువ ఆధారిత ప్లాన్. ఈ రెండింటిలో ఏదో ఒకటి కస్టమర్ ఎంచుకోవచ్చు. 18 శాతం వరకు ఎలాంటి తరుగు వసూలు చేయకపోవడం ఈ ప్లాన్ ప్రత్యేకత. బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి ఆభరణాలన్నింటికీ ఈ ప్లాన్ వర్తిస్తుంది. బంగారం ధరలు భారీ ఆటుపోట్లకు గురవుతున్న ప్రస్తుత వాతావరణంలో ఇది కస్టమర్ల సొమ్ముకు విలువ చేకూర్చే చక్కని ప్లాన్ అని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ 'ఆనంద్' అనంత పద్మనాభన్ అన్నారు. నెలవారీ వాయిదా ఎంపిక నుంచి ఎప్పటికప్పుడు చెల్లింపులకు సంబంధించిన అలర్ట్‌లు జారీ చేయడం వరకు అన్నింటిలోనూ తమ నిపుణులు కస్టమర్లకు మార్గదర్శకం చేస్తారని చెప్పారు. జన్మదినాలు, ఇతరత్రా వేడుకల సమయంలో కుటుంబ సభ్యులకు ఆకర్షణీయమైన బహుమతులు ప్లాన్ చేసేందుకు ఇది చక్కని అవకాశమని మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ రాధాకృష్ణన్ అన్నారు.

## మళ్లీ భారీగా పెరిగిన ధరలు..



బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు నెలల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే.. గురువారం బంగారం ధర భారీగా పెరిగింది. బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు నెలల క్రితం లక్ష రూపాయలను ఢీకొట్టిన బంగారం ధర ఆ తర్వాత మెల్లిగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే.. గురువారం బంగారం ధర భారీగా పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష మార్కుకు చేరువైంది. దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,280గా ఉంది. కిలో వెండి ధర ఒక లక్షా 9వేలు పలుకుతోంది. అయితే.. ప్రాంతాల వారీగా బంగారం ధరలు మారుతుంటాయి.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..హైదరాబాద్ లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.91,000 లుగా ఉంది. కేజీ వెండిపై రూ.100 తగ్గి రూ. 1,18,900గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.880 పెరిగి రూ.99,280 కి చేరింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.800 పెరిగి రూ.91,000 లుగా ఉంది. కేజీ వెండిపై రూ.100 తగ్గి రూ.1,18,900గా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 9,928, 22 క్యారెట్ల ధర 90,100 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,430, 22 క్యారెట్ల ధర 90,115గా ఉంది కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,280, 22 క్యారెట్ల ధర 90,100గా ఉండగా.. కిలో వెండి ధర రూ.1,18,900 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,280, 22 క్యారెట్ల ధర 90,100గా ఉండగా.. కిలో వెండి ధర రూ.1,08,900 లుగా ఉంది. వాస్తవానికి పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో తగ్గినట్లే తగ్గి.. మళ్లీ బంగారం ధరలు భారీగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

# ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం

## జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్‌ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు.

# యూఎస్ స్టాక్స్‌పై భారతీయ పెట్టుబడిదారుల ఆసక్తి



భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు మారుతున్నాయి. ముఖ్యంగా స్థిర ఆదాయాన్ని చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో మాత్రమే కాకుండా ఇటీవల కాలంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతున్నారు. అయితే కొంత మంది మాత్రం యూఎస్ స్టాక్ మార్కెట్ వైపు ఆసక్తి చూపుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీల్లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. యుఎస్ స్టాక్ మార్కెట్ ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ కంపెనీలలో కొన్నింటికి ఆతిథ్యం ఇస్తుంది. ఆపిల్, గూగుల్, ఫేస్‌బుక్, జనరల్ మోటార్స్ వంటి కంపెనీలు యూఎస్ స్టాక్ మార్కెట్‌లో ఉంటాయి. ఈ ప్రపంచ దిగ్గజాలలో పెట్టుబడి పెట్టడం వలన మీరు మీ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యపరచవచ్చు మరియు భారత స్టాక్ మార్కెట్ దాటి వారి వృద్ధి ప్రయాణంలో పాల్గొనవచ్చు. భారతదేశంలో అమెరికా స్టాక్ బ్రోకర్లు లేనందున అమెరికా ఈక్విటీలలో పెట్టుబడిదారులు పాల్గొనడానికి సహాయపడటానికి అనేక భారతీయ వేదికలు ఉన్నాయి. భారతీయ పెట్టుబడిదారులు యూఎస్ స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి రెండు ప్రాథమిక మార్గాలను అన్వేషించవచ్చు. ప్రత్యక్ష పెట్టుబడి అంటే యూఎస్ కంపెనీల షేర్లను నేరుగా కొనుగోలు చేయవచ్చు. పరోక్ష పెట్టుబడి అంటే మ్యూచువల్ ఫండ్స్ లేదా ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు) ద్వారా ఎక్స్‌పోజర్ పొందవచ్చు. చాలా మంది భారతీయ బ్రోకర్లు యూఎస్ బ్రోకర్లతో భాగస్వామ్యాలను కలిగి ఉన్నారు. దీని వల్ల మీరు విదేశీ ట్రేడింగ్ ఖాతా ద్వారా యూఎస్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఖాతాను తెరవడానికి మీరు డాక్యుమెంటేషన్‌ను అందించాల్సి ఉంటుంది. కానీ పెట్టుబడి ఉత్పత్తులపై పరిమితులు లేదా ట్రేడింగ్ ఫ్రీక్వెన్సీ వంటి కొన్ని పరిమితులు వర్తించవచ్చని గమనించడం ముఖ్యం. అదనంగా ఇందులో ఉన్న ఛార్జీల గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది. బ్రోకరేజ్ ఫీజులు మరియు కరెన్సీ మార్పిడి ఖర్చులు గణనీయంగా ఉంటాయి.

## రెండు రోజుల్లో బీసీసీఐ కీలక సమావేశం..

# ఐపీఎల్ ట్రోఫీ సంబురాలపై ఆంక్షలు!




యావత్ భారత క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన చిన్నస్వామి తొక్కిసలాట పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విక్టరీ పరేడ్‌లో పాల్గొనేందుకు చిన్నస్వామి స్టేడియానికి వచ్చిన అభిమానుల్లో 11 మంది ప్రాణాలు కోల్పోవడం అందర్నీ కలచి వేసింది. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకోవాలనుకుంటోంది. ఐపీఎల్ ట్రోఫీ గెలుపొందిన తర్వాత జరిపే విజయోత్సవాలపై మార్గదర్శకాలు జారీ చేయనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. చిన్నస్వామి తొక్కిసలాపై విచారం వ్యక్తం చేసిన బీసీసీఐ సెక్రటరీ సైకియా ప్రణాళికా లోపమే ఘటనకు కారణమని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. భద్రతా ఏర్పాట్లు తీసుకొని ఉంటే తొక్కిసలాట జరిగి ఉండేది కాదని ఆయన అభిప్రాయపడ్డాడు. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ జూన్ 14 శనివారంనాడు కీలక సమావేశం నిర్వహించనుంది. రాజీవ్ శుక్లా పూర్తి స్థాయి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక జరుగుతున్న తొలి సమావేశం ఇది. ఈ మీటింగ్‌లో దేశవాళీ క్రికెట్ కొత్త సీజన్, వచ్చేఏడాది న్యూజిలాండ్‌తో వన్డే, టీ20 సిరీస్ గురించి చర్చించనున్నారు సభ్యులు. వీటితో పాటు ఐపీఎల్ ట్రోఫీ సంబురాలపై కూడా నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటామని మాట ఇస్తేనే విక్టరీ పరేడ్‌లకు అనుమతివ్వాలని బీసీసీఐ భావిస్తోందట. అంతేకాదు భద్రతా ఏర్పాట్లు సంతృప్తిగా అనిపిస్తేనే విక్టరీ పరేడ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అంశాన్ని బోర్డు పరిశీలించే అవకాశముందట.

**నిర్లక్ష్యంతోనే తొక్కసలాట..**

'ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆర్సీబీ విజేతగా నిలవడంతో కర్నాటక ప్రభుత్వం విక్టరీ పరేడ్‌ను నిర్వహించింది. జూన్ 3న చిన్నస్వామి స్టేడియంలో సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు బెంగళూరు ఆటగాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు స్టేడియానికి అభిమానులు భారీగా పోటెత్తారు. అసంఖ్యాకంగా వచ్చిన ఫ్యాన్స్‌ను అదుపు చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు. 35 వేల మంది సామర్థ్యమే ఉన్న స్టేడియంలోకి అభిమానులను పంపడంలో నిర్వాహకులు స్పష్టమైన ప్రణాళికతో లేరు. గేట్ నంబర్ 2, 2ఏ, 6, 7, 15, 17, 18, 20, 21 నంబర్ గేట్ల వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆర్సీబీ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో అందరికి ప్రవేశం ఉచితం అని పోస్ట్ పెట్టడంతోనే అభిమానులు భారీగా స్టేడియానికి వచ్చారు. అందువల్లే తొక్కిసలాట జరిగింది' అని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. తొక్కసలాటలో మరణించిన వాళ్ల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. కర్నాటక ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ సైతం బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు.

## భారత పర్యటనకు న్యూజిలాండ్ క్రికెట్ జట్టు



న్యూజిలాండ్ పురుషుల క్రికెట్ జట్టు వచ్చే ఏడాది జనవరిలో భారత పర్యటనకు రానునున్నట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్-2026 సన్నహాకాల్లో భాగంగా ఈ టూర్‌ను కివీస్ క్రికెట్ బోర్డు ప్లాన్ చేసినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. టైమ్స్ ఇండియా రిపోర్ట్ ప్రకారం.. ఈ పర్యటనలో భాగంగా న్యూజిలాండ్ జట్టు ఆతిథ్య టీమిండియాతో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది ఆఖరిలో కివీస్ తమ స్వదేశంలో విండీస్‌తో ఆల్‌ఫార్మాట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే బ్లాక్ క్యాప్స్ జట్టు భారత్‌కు వచ్చే అవకాశముంది. కాగా టీ20 ప్రపంచకప్-2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ టోర్నీ సన్నాహాల్లో భాగంగా సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు సైతం ఈ ఏడాది ఆఖరిలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లు ఆడనుంది. న్యూజిలాండ్ చివరగా వైట్‌బాల్ సిరీస్‌లు ఆడేందుకు 2023లో భారత్ పర్యటనకు వచ్చింది. ఆ సమయంలో బ్లాక్ క్యాప్స్ టీమ్ మూడు వన్డేల సిరీస్‌లో వైట్ వాష్ కాగా.. టీ20 సిరీస్‌ను 2-1 తేడాతో భారత్‌కు కోల్పోయింది. ఆ తర్వాత ఏడాది మాత్రం టీమిండియా జరిగిన రెడ్‌బాల్ సిరీస్‌లో మాత్రం న్యూజిలాండ్ ప్రతీకారం తీర్చుకుంది. మూడు టెస్టుల సిరీస్‌లో 3-0 తేడాతో టీమిండియాను కివీస్ చిత్తు చేసింది. అయితే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్లో మాత్రం న్యూజిలాండ్‌ను భారత్ మట్టికరిపించింది.

# స్పోర్ట్స్

## ఇంగ్లండ్‌తో తొలి టెస్టు..
## భారత తుది జట్టు ఇదే! జడేజాకు నో ఛాన్స్?




భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభానికి కేవలం వారం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. ఇప్పటికే ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌లో శుభారంభం చేయాలని శుబ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా భావిస్తోంది. ఈ క్రమంలో తొలి టెస్టు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌ను భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ ఎంచుకున్నాడు. బంగర్ తన ఎంపిక చేసిన తుది జట్టులో ఓపెనర్లగా యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్‌కు అవకాశమిచ్చాడు. రోహిత్ శర్మ స్థానంలో ఓపెనర్‌గా రాహుల్ సరైనోడని స్టార్ స్పోర్ట్స్ చర్చాకార్యక్రమంలో బంగర్ అభిప్రాయపడ్డాడు. అదేవిధంగా ఫస్ట్ డౌన్‌లో అన్‌క్యాప్డ్ ప్లేయర్ అభిమన్యు ఈశ్వరన్‌కు అతడు ఛాన్స్ ఇచ్చాడు. ఇక నాలుగో స్థానంలో కెప్టెన్ శుబ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు రావాలని సంజయ్ సూచించాడు. ఇక ఎనిమిదేళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్‌కు ఐదో స్థానంలో ఈ భారత మాజీ క్రికెటర్ చోటు ఇచ్చాడు. ఈ జట్టులో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, ఆల్‌రౌండర్ కోటాలో నితీష్ కుమార్ రెడ్డిలకు స్థానం దక్కింది. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్.. ఫాస్ట్ బౌలర్ల కోటాలో జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్‌ను బంగర్ ఎంపిక చేశాడు. అయితే ఈ మాజీ బ్యాటింగ్ కోచ్ ఎంపిక చేసిన జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు చోటు దక్కకపోవడం గమనార్హం. జడేజాతో పాటు యువ సంచలనం సాయిసుదర్శన్‌ను కూడా అతడు పరిగణలోకి తీసుకోలేదు.

ఇంగ్లండ్‌తో తొలి టెస్టుకు బంగర్ ఎంచుకున్న భారత తుది జట్టు

యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, శుబ్‌మన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్, రిషబ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్,జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్



# తొలిసారి బేబి బంప్‌తో లావణ్య త్రిపాఠి

**క్యూట్ అంటూ కామెంట్స్**

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

# రెండేళ్ల కూతురికి 250 కోట్ల ఆస్తి రాసిచ్చిన స్టార్ హీరో.. బాలీవుడ్‌లో హాట్ టాపిక్



తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఆస్తులు కూడబెట్టడం, వారిని భవిష్యత్తులో స్థిరంగా నిలబెట్టాలని ప్రయత్నించడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొందరు పిల్లలు పెద్దయ్యాక వారికి ఆస్తులు రాసిచ్చినా, కొన్ని కుటుంబాల్లో మాత్రం ముందుగానే వారసత్వంగా రిజిస్టర్ చేస్తారు. తాజాగా బాలీవుడ్ స్టార్ దంపతులు రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ తమ కుమార్తె రాహా కపూర్ విషయంలో చేసిన పని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 2022 నవంబర్‌లో జన్మించిన రాహా కపూర్ వయసు ఇంకా రెండు సంవత్సరాలే. అయితే ఇప్పటికే ఆమె పేరు మీద భారీ ఆస్తి రిజిస్టర్ చేయబడిందన్న వార్త బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ముంబై నగరంలోని ఖరీదైన ప్రాంతమైన బాంద్రాలో వీరికి ఒక ఇల్లు ఉంది. ఆ ఇంటి విలువ ఏకంగా 250 కోట్లు ఉంటుందట.. ఈ ఆస్తి మొదటగా రాజ్ కపూర్ నుంచి రిషి కపూర్, తర్వాత రణబీర్ కపూర్ కి వారసత్వంగా వచ్చింది. గత సంవత్సరంలో ఈ బిల్డింగ్‌ను రణబీర్ పూర్తిగా రీ మోడలింగ్ చేయించినట్టు సమాచారం. ఇది ఆరు అంతస్థుల లగ్జరీ బిల్డింగ్ అని తెలుస్తుండగా, ఇందులో అత్యాధునిక సదుపాయాలతో ని పాటు అన్ని వసతులు ఉండేలా రూపొందించబడింది. రూ. 250 కోట్ల విలువైన లగ్జరీ బిల్డింగ్‌ను రణ్‌బీర్ %-% ఆలియా జంట తమ కుమార్తె రాహా పేరుతో రిజిస్టర్ చేయించారట. దీనికి సంబంధించిన లీగల్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయని సమాచారం. ఇక త్వరలోనే రణ్‌బీర్ ఫ్యామిలీ ఈ ఇంటిలోకి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. అయితే రెండేళ్ల వయసులోనే 250 కోట్ల ఆస్తికి యజమానిగా మారిన రాహా, బాలీవుడ్ చరిత్రలోనే రికార్డ్ నెలకొల్పిందని అంటున్నారు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నెటిజన్లు “ఇదే భవిష్యత్‌కి ముందస్తు ప్లానింగ్” అంటూ కామెంట్లు చేస్తున్నారు. రాహా కపూర్ చిన్నతనంలోనే స్టార్ వారసురాలిగా గుర్తింపు పొందడం సినిమాప్రియులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# సౌత్ ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్



సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. కానీ సినీ ప్రయాణం స్టార్ట్ చేయకముందు యోగా టీచర్. ఎంతో మంది విద్యార్థులకు యోగా నేర్పిస్తూ ప్రశాంతమైన జీవితం గడిపింది. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టి స్టార్ హీరోయిన్ గా మారింది. ఆమె నటించిన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా రూ. 2400 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఫిట్‌నెస్ నుండి కీర్తికి ఆమె ప్రయాణం సినిమాటిక్ లాగా అనిపిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? అనుష్క శెట్టి. వెండితెరపైకి రాకముందు ఆమె భరత్ ఠాకూర్ దగ్గర శిక్షణ పొందిన సర్టిఫైడ్ యోగా టీచర్. దర్శకుడు మెహర్ రమేష్ యోగా సెషన్‌లో ఆమెను చూసి సినిమా ఛాన్స్ ఇచ్చారట. అనుష్కను ముందుగా డైరెక్టర్ మెహర్ రమేష్ పూరి జగన్నాథ్‌కు పరిచయం చేశారు. 2005లో నాగార్జున నటించిన సూపర్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మహానంది, అరుంధతి, విక్రమార్కుడు, ఢమరుకం, మిర్చి, బిల్లా వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ప్రభాస్ సరసన నటించిన బాహుబలి సినిమా ఆమె కెరీర్ మార్చేసింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది.

వీరిద్దరి కాంబోలో వచ్చిన బాహుబలి 1, 2 సినిమాలు వరల్డ్ వైడ్ రూ. 2400 కోట్లకు పైగా వసూలు చేశాయి. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రాలు సంచలనం సృష్టించాయి. భిన్నంగా ఉండే పాత్రలను ఎంచుకోవడంలో అనుష్క ముందుంటుంది. బాహుబలి సినిమా తర్వాత సైలెంట్ అయిన అనుష్క.. ఇప్పుడు ఎప్పుడో ఒక సినిమా చేస్తుంది. ప్రస్తుతం ఘాటి చిత్రంలో నటిస్తుంది. ప్రస్తుతం అనుష్క ఆస్తులు రూ. 140 కోట్లు.

# కామెడీ ఎంటర్‌టైనర్‌గా ‘మిత్ర మండలి’ టీజర్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ జోడీగా నటిస్తున్న కొత్త చిత్రం ‘మిత్ర మండలి’. తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ మూవీని విజయేందర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ‘మ్యాడ్’ ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బన్నీ వాసు సమర్పిస్తుండగా కల్యాణ్ మంతిన, భాను ప్రతాప్, విజేందర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అందర్నీ నవ్వించేలా టీజర్ ఉంది. సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక ఎన్ఎమ్ .. ఇటీవల ‘మిషన్ ఇంపాజిబుల్ – ది ఫైనల్ రెకనింగ్’ కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచింది. ఇప్పుడు మిత్రమండలి చిత్రంతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తోంది. విజయేందర్ ఎస్ నూతన దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. బన్నీ వాసు తాను నూతనంగా ప్రారంభించిన బి.వి. వర్క్స్ పతాకంపై ‘మిత్ర మండలి’ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com